# కరీంనగర్ వార్త

మంగళవారం 4, అక్టోబర్ 2022 | 16 పేజీలు







# వెళ్లి రావమ్మా.. మళ్లీ రావమ్మా..

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించిన మహిళాలోకం సద్దుల బతుకమ్మ రోజు సోమవారం కావటంతో పెద్ద ఎత్తున పూలను పేర్చి సంబరాలు జరుపుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను సాయంత్రం బ్యాండు మేళాలతో ఒకచోటికి చేర్చి ఆటపాటలతో అలరించారు. రోజంతా ఉపవాసంతో పూలను పేర్చి సద్దుల బతుకమ్మను గంగమ్మ చెంతకు తరలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



వివరాలు లోపలి పేజీలో

## రామగుండం అధికార పార్టీలో
# రగిలిన చిచ్చు



- ఎమ్మెల్యేకు నోటీసులు ఇచ్చిన 25 మంది కార్పొరేటర్లు
- అలక పాన్పునెక్కిన మేయర్ ?
- తలనొప్పిగా తయారైన దళిత బంధు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అధికార టీఆర్ఎస్ పార్టీలో అంతరుద్ధం మొదలయ్యింది. ఎమ్మెల్యే ఏకచక్రాదిపత్యానికి పార్టీ వర్గీయులు, కార్పొరేటర్లు ఎదురు తిరిగిన ఉధంతం మొదలైంది. రాజకీయ నాయకులు, పరిశీలకులు ఊహించినట్లే దళిత బంధు సెగపెట్టింది. రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన దళిత బంధు రెండవ దఫాలో కార్పొరేటర్లు ఎదురు తిరిగిన వైనం మొదలైంది. రెండవ దళిత బంధు కార్యక్రమంలో 500 మందికి అనుమతి ఇవ్వడంతో మొదలైన ఈ అసమ్మతి సెగలు ఎక్కడి దాకా పోతుందో చూడాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం నియోజక వర్గానికి 500 మందికి దళిత బంధు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే 50 మంది కార్పొరేటర్లు ఉన్న రామగుండం మున్సిపాలిటీలో అధికార పార్టీకి 33 మంది సభ్యత్వం మద్ధతు ఉంది.

2వపేజీలో...

## ప్రజావాణి విజ్ఞప్తులను
# సత్వరం పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2వపేజీలో...

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజవాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజవాణిలో ప్రజల నుండి దరఖస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు ప్రజల సమస్యలపై స్పందించి సత్వర పరిష్కరం చూపాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

## పనులను వేగవంతంగా
# పూర్తి చేయాలి

### రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీనివాస రాజు

16వ పేజీలో...



## బతుకమ్మ పండుగను
# ఘనంగా జరుపుకోవాలి

### 2 కోట్లతో 20 చోట్ల బతుకమ్మ నిమజ్జనం పాయింట్ల ఏర్పాటు

### మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా వాసులు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర బీసీ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 11వ డివిజన్ గౌతమీ నగర్ కాలనీలో మానేరు డ్యామ్ కట్ట వద్ద నూతనంగా నిర్మించిన బతుకమ్మ ఘాట్ మెట్లు, రైలింగ్‌ను మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు.



2వపేజీలో...

# రామగుండం అధికార పార్టీలో రగిలిన చిచ్చు

మొదటి పేజీ తరువాయి

ఇందులో మేయర్, డిప్యూటీ మేయర్, ఎమ్మెల్యే బావ, మరో అయిదుగురుంటే అయిదుగురు మద్ధతుగా ఉన్నట్లు తెలుస్తుంది. మిగిలిన 25 మంది కార్పొరేటర్లు ఎమ్మెల్యే ఒక లేఖ వ్రాశారు. అప్పటి వరకు ప్రతి కార్పొరేటర్‌కు కేవలం రెండు మాత్రమే దళిత బంధు ఇస్తానని ఖరాఖండిగా ఎమ్మెల్యే చెప్పారు. దీనికి అసంతృప్తి చెందిన కార్పొరేటర్లు ప్రతి కార్పొరేటర్‌కు కనీసం ఆరు తప్పక ఇవ్వాలని కోరారు. ఈ మేరకు 25 మంది కార్పొరేటర్లు ఎమ్మెల్యేకు మనిషికి ఆరు తప్పక కేటాయించాలని ఒక రకమైన హెచ్చరిక చేశారు. ఎందుకంటే తాము కార్పొరేటర్‌గా ఎన్నికైన నాటి నుంచి తమకు ఎలాంటి ఆదాయం లేదని, కార్పొరేటర్‌గా గెలవడానికి తాము పెట్టిన పెట్టుబడి రాబట్టుకోవడానికి ఇదే అవకాశం అని వారు వాధిస్తున్నారు. కార్పొరేటర్ల కోరికను నెరవేర్చడానికి ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నట్లు కనిపించడం లేదు. అయితే కార్పొరేటర్లు కూడా ఈవిషయంలో తగ్గేదే లేదన్నట్లు స్పష్టంగా ఉన్నట్లు కనిపిస్తుంది. బాలు ఎమ్మెల్యే కోర్టులోనే ఉంది. ఏమైనా ఎమ్మెల్యేదే బాధ్యత అంటున్నారు. ఈ నెల 25 మంది కార్పొరేటర్లు కూడా ఎమ్మెల్యేకు ఇచ్చిన లేఖలో పేరు, డివిజన్ నెంబర్, సంతకాలు చేసి మరీ ఇచ్చారు. దీంతోపాటు అందరూ ఒకే మాట ఒకే నిర్ణయానికి కట్టుబడి ఉండాలన్న కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ లేఖ ఇచ్చి కూడా పది రోజులు దాటింది. ఈ విషయంలో ఎమ్మెల్యే ఏమీ మాట్లాడకపోవడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కార్పొరేటర్లు కఠినమైన నిర్ణయం తీసుకొని అందరూ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. రామగుండం రాజకీయంలో ఏమీ పరిణామాలు జరుగబోతున్నాయని పరిశీలకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 2 కోట్ల రూపాయలతో 20 చోట్ల బతుకమ్మ నిమజ్జనం పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. నూతనంగా 5 లక్షలతో బతుకమ్మ ఘాట్ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని మతాల పండుగలు సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ దృక్పదమన్నారు. తెలంగాణ ప్రభుత్వం, మున్సిపల్ సమన్వయంతో ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్, లైటింగ్, ప్రమాదాల నివారణకు గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సయ్య, టిఆర్ఎస్ నాయకులు చల్లహరిశంకర్, ఎడ్ల అశోక్, కోల సంపత్, డివిజన్ వాసులు పాల్గొన్నారు.



# పోయిరా బతుకమ్మ, మళ్లిరా బతుకమ్మ

*సారంగాపూర్,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ కోలాహాల సందడి సందడిగా కొనసాగింది. సారం గాపూర్ మండలంలో సోమ వారం బతుకమ్మ వేడుకల్ని రేచపల్లి, పోతారం, బట్టపల్లి, మ్యాడారం,తండా,భీంరెడ్డి గూడెం, లచ్చనాయక్ తండాలలో ఘనంగా నిర్వహించారు.తీరొక్క పూలతో మహిళలంత వీధి వీధినా చేరి బతుకమ్మ పేర్చి ఆడిపాడే దశ ముగిసింది.మహాలయ అమావాస్య నుంచి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి 9 రోజులు నైవేద్యాలు, 9 రూపాల్లో అమ్మవారిని పూజిస్తారు.చివరి రోజైన సద్దుల బతుకమ్మ ఉయ్యాలో...ఉయ్యాలో...మళ్లి రా..బతుకమ్మ అంటూ ఆడబిడ్డలు సద్దుల బతుకమ్మ నాడు ఆ గౌరమ్మ తల్లికి ఘనంగా వీడ్కోలు చెప్పారు. ఐదు రకాల నైవేద్యాలు గౌరమ్మకు సమర్పించారు.చివరి రోజు కావడంతో చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మనోహర్ రెడ్డి,సర్పంచులు జయ, రామారావు, శ్రీలత,అరుణ్, బుచ్చిమల్లు, ఎంపిటిసిలు,లావణ్య గంగాధర్, సుధాకర్‌రావు,మహిళలు పాల్గొన్నారు.



# ప్రజావాణి విజ్ఞప్తులను సత్వరం పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి



అన్ని శాఖల అధికారుల సమన్వయంతో వినతులకు అత్యంత ప్రాధన్యత నిచ్చి నిర్ణిత సమయంలో పరిష్కరించాలని అదేశించారు.పెడింగ్ దరఖస్తులు ఉంచకుండా చూడాలని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్,వేములవాడ అర్‌డివో పవన్‌కుమార్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో
# పేదలకు నాణ్యమైన వైద్యం
## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండల జాబితాపూర్ గ్రామానికి చెందిన జోగం రాజేశ్వరి నరాల సంబందిత వ్యాధితో బాధపడుతూ శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులతో భాదపడుతుండగా జాబితాపూర్ గ్రామ నాయకులతో కలిసి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సిఎం సహాయనిధి ద్వారా 2 లక్షల ఎల్వోసీని రాజేశ్వరి కుమారుడు రవీంధర్‌కు సోమవారం నిమ్స్ ఆసుపత్రిలో అందజేశారు.శస్త్ర చికిత్స నిమిత్తం ఎల్వోసికి కృషి చేసిన ఎమ్మెల్యేకు రాజేశ్వరి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం రాయికల్ పట్టణానికి చెందిన దయాకర్ భార్య జల,ఇటిక్యాల గ్రామానికి చెందిన రమేష్ మెదడు సంబందిత వ్యాధితో బాధపడుతున్న సందర్భంలో వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని సంబందిత వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.



# జమ్మికుంటలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, గెల్లు శ్వేత**

**- ఉత్సాహంగా ఉల్లాసంగా తీరొక్కపూల బతుకమ్మలతో ఆడబిడ్డలు**

**- ఆడపడుచులు బతుకమ్మ ఆటపాటలతో మార్మోగిన జమ్మికుంట పట్టణం**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

తెలంగాణ సాంస్కృతికి సాంప్రదాయానికి అద్దం పట్టే విధంగా తెలంగాణలో పూలను పూజించే బతుకమ్మ పండుగ వేడుకలను సోమవారం ఆడపడుచులు అంగరంగ వైభంగా జరుపుకున్నారు. తీరొక్క రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో కరీంనగర్ జడ్‌పి చైర్సన్ కనుమల్ల విజయ, టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సతీమణి గెల్లు శ్వేత ఆడపడుచులతో కలిసి ఉల్లాసంగా, ఉత్సాహంగా బతుకమ్మ ఆటపాటలతో జమ్మికుంట పట్టణం మార్మోగింది. అన్ని మండలాలలోని గ్రామాల్లో మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, పాలకవర్గ సభ్యులు



మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. వివిధ రకాల పువ్వులతో పేర్చిన బతుకమ్మలతో ఆడపడుచులు ఆధ్యాత్మికతను చాటుకున్నారు. బతుకమ్మలో గౌరమ్మను ఉంచి పాటలు పాడి ఆటలు ఆడారు. తొమ్మది రోజుల పాటు ఎంగిలిపూల బతుకమ్మ నుంచి మొదలైన సంబరాలు సద్దుల బతుక్మలతో ముగిశాయి.

**- మిరిమిట్లు కొలిపిన విద్యుత్ కాంతులు...**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం, నాయిని చెరువు, కొత్తపల్లి హైస్కూల్ మైదానం, కొత్తపల్లిలోని మడిపల్లి ఆటో స్టాడ్ కూడలీ వద్ద సద్దుల బతుకమ్మ వేడుకల కోసం ఏర్పాట్లు చేసిన విద్యుత్ కాంతులు మిరిమిట్లుగొలిపాయి. బతుకమ్మ ఆడే ప్రాంతంలో ఐమాక్స్ లైట్లతో లైటింగ్ సీరియల్ బల్బులు ఏర్పాటు చేశారు. ఆడపడుచులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జడ్‌పి చైర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మున్సిపాలిటీ పాలకవర్గం ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ నిమజ్జనం చేయడానికి వచ్చిన మహిళలకు స్వాగతం పలికారు.



**- సిఐ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు.....**

జమ్మికుంటలో సద్దుల బతుకమ్మ వేడుకలకు జమ్మికుంట సిఐ రామచందర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బతుకమ్మ ఆడుకునే ప్రాంతానికి వాహనాలు రాకుండా వాహనాలకు ప్రత్యేక భారీకేడ్లు ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని అన్ని కూడల్లో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి గస్తి తిరిగారు.

## అడవిసోమన్‌పల్లి మానేరు నదిలో గుర్తుతెలియని మృతదేహం

<u>మంథని రూరల్ - ప్రభాతవార్త</u>



మండలం లోని అడవి సోమన్‌పల్లి గ్రామ శివారులోని మానేరు నదిలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుక వచ్చినట్లు ఎస్సై వెంకటేశ్వర్ తెలిపారు. అడవి సోమన్‌పల్లి చెక్‌డ్యాం వద్దకు పైనుండి మృతదేహం కొట్టుక`వచ్చిందని కాగా మృతునికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు మంథని పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీసుస్టేషన్ నంబర్లు 9440795159, 8331940627కు సమచారం ఇవా ్వలనిఆయన కోరారు. కేసు నమోదుచేసుకుని దర్యప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబంను పరామర్శించిన శ్రీధర్ బాబు

<u>*రామగిరి, అక్టోబర్ 03, ప్రభాతవార్త*</u>



రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంలోని బాధిత కుటుంబంను మంథని ఎమ్మెల్యే (ఏఐసీసీ కార్యదర్శి) దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శించిన సానుభూతి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్ళితే ఆదివారం రాత్రి రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంలో పర్యటించిన ఆయన ఇటీవలే ఆనార్యోగా కారణాలతో సందెల లక్ష్మయ్య మరంణించారు. కాగా వారి ఇంటికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు.ఆయన వెంట నాయకులు మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు కలవల శంకర్, మండల అధ్యక్షులు, సందెల కుమార్, మల్లయ్య, శ్రీనివాస్, తదితరులున్నారు.

## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### - బతుకమ్మ ఘట్‌వద్ద మహిళల కోలహాలం

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :</u>



పోయిరా బుతకమ్మ పోయిరా వమ్మా అంటు మహిళలు బతుకమ్మను నిమజ్జనం చేశారు.తోమిది రోజుల పాటు బతుకమ్మకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.సోమవారం సద్దుల బతుకమ్మ రోజు తీరోక్క పూలతో బతుకమ్మ మహిళలు పేర్చి ఇంటిలో బతుకమ్మ ఆటను అడుకోని,వాడలలోని చౌరస్తాలో,పాత బస్టాండ్,వైశ్య భవన్,వేంకటేశ్వర అలయం, గోపాల్‌నగర్, సుభాష్ నగర్,శివనగర్ శివలయంలో బతుకమ్మ అటపాడరు.బతుకమ్మ ఘట్ వద్దకు వచ్చి బతుకమ్మ అటను మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ అటలు అడిపాడి బతుకమ్మ ను సాగనంపారు.మున్సిపల్ అధ్వర్యంలో బతుకమ్మ ఘట్ వద్ద బతుకమ్మ వేడుకలకు లైటింగ్, దండియ అటలు కార్యక్రమాలు నిర్వహించారు.

## ట్రాక్టర్ ఢికొని వివాహిత మృతి

<u>మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :</u>

మండలం లోని జగ్గా సాగర్ గ్రామానికి చెందిన డబ్బా లావణ్య(33) అను వివాహిత ట్రాక్టర్ ఢికొని ఆదివారం మృతి చెందింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...డబ్బా లావణ్య వ్యవసాయ పనులను ముగించుకుని తోట నుండి ఇంటికి వస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన గడ్డం నవీన్‌రెడ్డి టిఎస్02 ఎజెడ్ టిఆర్8214 ట్రాక్టర్‌తో వెనుక నుండి ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గమనించిన బంధువులు, కుటుంబ సభ్యులు మెట్‌పల్లి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు తీసుకెళ్ళాలని సూచించడంతో ప్రత్యేక వాహనంలో వెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలున్నారు. మృతురాలు తల్లి మారు అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున న్టట్లు ఎస్సై సదాకర్ తెలిపారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

### -ఊరూర ఘనంగా బతుకమ్మ వేడుకులు

<u>కోనరావుపేట,ప్రభాతవార్త</u>



కోనరావుపేట మండలంలోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆడపడుచులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే రంగు రంగుల పూలను సేకరించి, రంగుల అద్ది బతుకమ్మలను మహిళలు తయారు చేశారు. పండుగాను పురష్కరించుకోని మహిళలు నూతన వస్త్రాలంకరణ చేసుకోని ప్రధాన కూడలీల వద్ద బతుకమ్మలను పెట్టి ఆట పాటలతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను డప్పు చప్పులతో ఊరేగింపుగా తీసుకవెళ్లి సమీపంలో ఉన్న చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు వాయినాలు ఇచ్చుపుచ్చుకోని బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బతుకమ్మల నిమజ్జనం కోసం గ్రామ పంచాయతీ పాలకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## కొనసాగుతున్న అక్రమ ఇసుక దందా

<u>*రామగిరి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త*</u>



రామగిరి మండల పరిధిలో ఇసుక రిచ్‌లు లేకున్న మంథని, గుంజపడుగు,ఖమ్మంపల్లి తదితర పరివాహక ప్రాంతాల్లోంచి పలువురు అక్రమర్కులు అక్రమంగా ఇసుక దందాను నిత్యం కొనసాగిస్తున్నారు. గత పదిరోజులుగా నిత్యం మధ్యాహ్నం సమయంలో మంథని ప్రధాన రోడ్డు నుంచి, అలాగే తెల్లవారు జామున 3 నుంచి 6 గంటల సమయంలో అక్రమ ఇసుక దందాను పదుల సంఖ్యాలో ట్రాక్టర్లతో అక్రమార్కులు నిత్యం కొనసాగిస్తున్నారు. అదే విధంగా అడియాల గ్రామం నుంచి లాంగ్ వాల్ ప్రాజేక్టు రోడ్డు నుంచి మధ్యాహ్నం సమయంలో తెల్లవారు జామున 3 నుంచి 6 గంటల సమయంలో అక్రమ ఇసుక దందాను అక్రమార్కులు కొనసాగిస్తూ లక్షల్లో ప్రభుత్వ ఆదాయంకు గండి కొడుతున్నారు. అయితే ఈ దందాకు కొంత మంది దళారుల సహాకారంతో నిత్యం అక్రమ ఇసుక దందాను కొనసాగిస్తున్న అక్రమార్కులు కొనసాగింస్తున్నారని గుసగుసలు గుంప్పుమంటున్నాయి. అక్రమంగా ఇసుక రవాణే కాకుండా లక్షల్లో ప్రభుత్వ ఆదాయంకు గండి కొడుతూ ఇసుక అవసరం ఉన్న పేద ప్రజల వద్ద నుంచి అధిక మొత్తం దండుకుంటున్నారని తెలుస్తోంది. ఒకొక్క ట్రాక్టురుకు రూ.5వేల నుంచి రూ.6వేల రూపాయలు దండుకుంటున్నారని వినికిడి. ఈ అక్రమ దందా వ్యపారంలో ఎవరి పాత్ర ఎంతెంతో తేల్చాల్సిన అధికారులు ఇంకెప్పుడు తేల్చి అక్రమ ఇసుక దందాను అరికట్టుతారో వేచి చూడాలి.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

<u>కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :</u>

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మిర్జంపేట గ్రామానికి చెందిన పుల్లూరు శ్రీనివాస్ గుండెపోటుతో మరణించాడు. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీనివాస్ దసరా పండుగ నిమిత్తం ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి తన అత్త ఇంటికి దసరా పండుగకు వెళ్లాడు.సోమవారం ఐబీపీ రావడం వల్ల అతను ఇంట్లో కుప్పకూలిపోయాడు అది చూసి కుటుంబీకులు వైద్యశాలకు చేరవేస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. మృతుడి భార్య భవిత,కుమారుడు,కూతరు ఉన్నారు.

## రేచపల్లిలో దుర్గమ్మకు చండిహావనం

<u>సారంగాపూర్,ప్రభాతవార్త :</u>

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలోని శ్రీదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం 8 రోజు దుర్గదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.సోమవారం ఉదయం అమ్మవారి పూజ అనంతరం చండి సప్త శతి హావనం హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాస చార్యులు,రమాచార్యులు,ప్రజాప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## విష ఆహారం తిని ఆవు మృతి

### - బాధిత రైతును అదుకోవాలని వేడుకోలు

<u>కోనరావుపేట,ప్రభాతవార్త</u>



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన పుర్వాని క్రిష్ణరెడ్డికి చెందిన ఆవు విష ఆహారం తిని మృతి చెందింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల తన ఇంటికి సమీపంలో శుభకార్యం జరిగిందనీ, వివాహంలో మిగిలిన బిర్యాని అన్నంను ఆవుకు పెట్టారనీ ఆరోపించారు. దీంతో ఆది తిన్న ఆవుకు ఆహారం కాస్త విషంగా మారిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర అస్వస్థతకు గురైనా ఆవు సోమవారం ఉదయం మృతి చెందినట్లు రైతు తెలిపాడు. రూ.60 వేల విలువ గల ఆవు మృతి చెందడంతో బాధిత రైతు ప్రభుత్వం అదుకోవాలని వేడుకున్నారు. ఆవు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పశువైద్యాధికారి అంజిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకోని పోస్టు మార్టం నిర్వహించడంతో ఆహారం విషమంగా మారడంతోనే ఆవు మృతి చెందినట్లు ఆయన నిర్ధారించారు.

## కలప దొంగ అరెస్ట్

<u>కోనరావుపేట,ప్రభాతవార్త</u>



అక్రమంగా కలప రవాణా చేస్తున్న దొంగను పట్టుకున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. సోమవారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామానికి చెందిన ఒర్సు బుచ్చయ్య అనే వ్యక్తి తన మోపెడ్ సైకిల్ పై టేకు దుంగలను తరలిస్తుండగా ఎగ్లాస్‌పూర్ అటవీప్రాంతంలో పట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. సదరు వ్యక్తితో పాటు మోపెడ్,కలపను ఫారెస్ట్ అధికారులకు అప్పగించడం జరిగిందనీ ఎస్ఐ రమాకాంత్ పేర్కొన్నారు.

## బైకు అదుపుతప్పి యువకుడు మృతి

<u>ఎలిగేడు,ప్రభాతవార్త :</u>



జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన బిట్టు వినయ్ 20 అనే యువకుడు తన స్నేహితునితో కాచాపూర్ నుండి బాలరాజ్ పల్లె వెళ్తుండగా బైకు అదుపుతప్పి పక్కనే ఉన్న బండి రాయిపై పడడంతో తీవ్ర రక్తస్రావం జరగా 108లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. మృతుని తండ్రి బిట్టు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నాలుగు ట్రాన్స్‌ఫార్మర్‌ల కాఫర్ వైర్ల చోరీ

<u>*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*</u>



కోరుట్లలో విలీన గ్రామమైన యెఖీన్ పూర్‌లో గుర్తు తెలియని దుండగులు నాలుగు ట్రాన్స్ ఫార్మర్‌లు ధ్వంసం చేసి వాటిలో కాఫర్ వైర్‌ను చోరీ చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థుల వివరాల ప్రకారం గ్రామ శివారులోని వ్యవ సాయా నికి సంబంధించిన కాకతీయ కెనాల్ సమీపంలో ఒక ట్రాన్స్‌పార్మర్, కోనరావుపేట్ వెళ్లే దారిలో ఒక ట్రాన్స్‌ఫార్మర్, సిరికొండ వెళ్లే దారిలో రెండు ట్రాన్స్‌ఫార్మర్ గుర్తు తెలియని దుండగలు ట్రాన్స్‌ఫార్మర్‌లను ధ్వంసం చేసి వాటిలో నుండి కాపర్ వైర్ దొంగిలించారన్నారు. పొలాలు కోతకు వచ్చిన సమయంలో ఇలాంటి ఘటన జరగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్‌లను మరమ్మత్తు చేసి రైతులకు అండగా నిలువాలని కోరుతున్నారు

# బడుగు బలహీన వర్గాలే కాంగ్రెస్ పార్టీకి పునాది

## - మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ప్రజలే కాంగ్రెస్ పార్టీకి పునాదిలాంటి వారని వీరి అభివృద్ధికి నిరంతరం కాంగ్రెస్ పార్టీ కృషిచేస్తుందని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ మంథని నియోజకవర్గం అభివృద్ధి కోసం తాము చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని నియోజకవర్గం ప్రజల సౌకర్యార్థం మంథని, కాటారం, హైదరాబాద్‌లో కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఏలాంటి సమస్యలు



వచ్చినను వాటిని పరిష్కరించే విధంగా కృషిచేస్తున్నామన్నారు. నియోజకవర్గం ప్రజలు ఎల్లవేళల తనను సం ప్రదించవచ్చునని అత్యవసరమున్న వారు తనకు ఒక మెసెజ్ పెట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న అభిమానాన్ని చూసి తట్టుకోలేని టిఆర్ఎస్ పార్టీవారు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున న్నను వాటిని గాంధేయ మార్గం ద్వార తిప్పికొట్లాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. మండలంలోని ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, అంత్యోదయ కార్డులు, పెన్షన్లు అధికంగా కాంగ్రెస్ పాలనలో అందించా మన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు క్రమశిక్షణతో ఉండాలని ఎదుటి పార్టీ వారినివ్యక్తిగతంగా దూషించ వద్దన్నారు. కులాలు, మతాలకు అతీతంగా కాంగ్గ్రెస్ పార్టీ అందరిని కలుపుకుని ముందుకు సాగుతుందన్నారు. నియోజకవర్గం ప్రజల్లో అలజడి సృష్టించటానికి కొంతమంది చేస్తున్న కుటిల ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని ప్రజలు తగిన సమయంలో తగిన విధంగా బుద్ధిచెపుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్యతో పాటు ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉనా్రరు.

## రాంలీలాకు సిద్ధమైన మైదానం

చొప్పదండి ప్రభాతవార్త:



విజయదశమి రోజున నిర్వహించబోయే రాంలీలా ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాంలీలా ఉత్సవ కన్వీనర్ కటుకం మహేష్ విహెచ్‌పి మండల అద్యక్షులు పడకంటి క్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితితో కలిసి సిఐ ఉపేంద్రచారి మైదానంను భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. రావణ దహన కార్యక్రమాన్ని విక్షించడానికి వచ్చే ప్రజలు మైదానం గెటుకు ఎదురుగా లిటిల్ ఐలాండ్ స్కూల్ వ్యవసాయ మార్కెట్ వైపు వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని ఉత్సవ సమితి సూచించారు. ఐదుగంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమం కరీంనగర్ నుండి కూచిపుడి నృత్యకారిణి స్వప్న శిష్యబృందం చే నాట్యాలుంటాయని ముఖ్య వక్తగా సురేష్ జీ సంస్కృత భారతి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిహజరై ప్రసంగిస్తారని అనంతరం రావణ దహన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునీందర్, కో కన్వీనర్‌లు మొలుమూరి రమేష్,బత్తిని ప్రశాంత్, నిజానపురం చందు, నాయకులు పొన్నాల తిరుపతి, రొడ్డవేణి రాజు, అనుమండ్ల కోటేష్, కొక్కులప్రణీత్, జిట్ట కుమార్, ఇప్పనపల్లి రాజేశం, తాడూరి రామకృష్ణ, గుర్రం సమర్, చిల్ల శ్రావణ్, కొక్కుల ప్రణీత్, స్వర్గం మహేష్, బొల్లి శ్రావణ్, తదితరులు పాల్గోన్నారు.

## సింహా, హంస వాహనాలపై ఊరేగిన శ్రీవారు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



దసరా నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో సింహా వాహనంపై, శ్రీఅష్టలక్ష్మి ఆలయంలో హంస వాహనాలపై ఊరేగించారు. ఈ సందర్భంగా శ్రీవేంకటేశ్వరాలయంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు స్వామివారికి మంగళహారతులతో ఘన స్వాగతం పలుకగా, స్వామివారిని పుర వీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్, జూనియర్ అసిసె ్టంట్ నర్సయ్య, ఆలయ అర్చకులు మధుసూదనాచారి, ఇందుర్తి లక్ష్మీనర్సి హాచారి, నిర్వాహకులు బూర్గు రామస్వామిగౌడ్, భూంరెడ్డి, మోహన్, గంగాధర్ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా ప్రధాన ఆలయానికి పట్టణమునకు చెందిన సిరిపురం లక్ష్మి కీ.శే. రాజయ్య దంపతులు వారి కుటుంబ సభ్యులు ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డికి 51,116/- రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం అభినందనియమని దాతలను కొనియాడారు. దాతల సహాకారంతో ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతన్నాయని ట్రస్టు సభ్యులు ఆలయ నిర్మాణ పనులు పర్యవేక్షించి తమవంతుగా స్నేహితులుగాని, బందువుల ద్వారా గాని ట్రస్టు సభ్యులను చెర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహాక ట్రస్టు సభ్యులు దూస రాము, గుర్రం ఇంద్రసేనారెడ్డి, కటుకం మహేష్, కొల్లూరి ఆనందం తదితరులు పాల్గోన్నారు.

## వైభవోపేతంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పలు దుర్గామాత మండపాల వద్ద దేవీ శరన్నరాత్రోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక శ్రీశివమార్కండేయ కోటి నవదుర్గాలయం, త్రిశక్తి ఆలయం, కల్లూర్‌రోడ్ దుర్గాలయ మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, సామూహిక కుంకుమార్చనలు చేపట్టారు. కోటి నవదుర్గాలయంలో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఛండీ హవానం చేపట్టారు. ఈ వేడుకల్లో ఎమ్మెలీ ్స ఎల్. రమణ, కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. అన ంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే త్రిశక్తి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా పెద్ద సంఖ్యలో అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి, అమ్మవారి వద్ద మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్య ్యక్రమాల్లో ఆయా మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## సోషల్ మీడియా ద్వార ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలి

### - ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేవిధంగా అదేవిధంగా పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలను భాగస్వామ్యులను చేసేవిధంగా సోషల్‌మీడియా ఇంచార్జీలు ఎప్పటికప్పుడు చైతన ్యవంతుల్ని చేయాలని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నియమితులైన ఆరెల్లి కిరణ్‌గౌడ్‌ను ఆయన సనా ్మనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్‌మీడియా ద్వార వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకరావాలని అదేవిధంగా ఇతర పార్టీల వారు కాంగ్రెస్ పార్టీపైన చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే విధంగా సోషల్‌మీడియా ఇంఛార్జీలు సిద్దంగా ఉండాలన్నారు. దీనికి అనుగుణంగా తమ నెట్‌వర్ ్కను పెంపొందించు కోవాలన్నారు. బిసిసెల్ ఇంఛార్జీ గోటికార్ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిసిసెల్ టౌన్ అద్యక్షుడు బండారి ప్రసాద్, మాజీ సర్పంచ్‌లు రాం రాజశేఖర్, నాగుల రాజయ్య, మాజీ ఎంపిటిసి కుడుదుల వెంకన్న, నాయకులు రాయమల్లు,ఆశోక్, మంథని శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీనివాస్, పోగుల సాగర్, కొప్పుల భూమయ్య, నాగరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో బంగారు బతుకమ్మ జాతర

### సాంప్రదాయ దుస్తువులతో మహిళలు, యువతులు

కోరుట్ల, ప్రభాతవార్త



ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజున ప్రారంభమైన బంగారు బతుకమ్మ జాతర సంబురాలు సోమవారంతో ముగిసింది. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా, తెలంగాణ సాంస్కృతికి చిహ్నంగా ఈ బతుకమ్మ పండుగ నిలుస్తుంది. మహిళలు ఈ పండుగను తొమ్మిది రోజుల పాటూ బతుకమ్మను తొమ్మిది రూపాల్లో అందంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచి, ఆనందంగా గడిపారు. ప్రతి పండుగకు పూలతో అలంకరించి ఉత్సవాలు జరుపుకుంటే కేవలం బతుకమ్మకు పూలనే అమ్మవారిగా కొలిచి ఉత్సవాలు జరుపుకుంటారు. మహిళలు, యువతులు సద్దుల బతుకమ్మతో వెళ్ళిరావమ్మా.. మళ్లీ రావమ్మా అంటూ... వినాయక సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు బతుకమ్మలను పలు కూడళ్ల వద్దకు తీసుకువచ్చి రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.. అంటూ పాటలు పాడుకుంటూ ఉల్లాసంగా గడిపారు. అనంతరం మహిళలంతా సామూహికంగా బతుకమ్మలను తలపై పెట్టుకొని వినాయక సాగర్ వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ పిల్లపాపలను, కుటుంబాలను సల్లంగా చూడుతల్లి అంటూ మళ్లీ యేడు.. తిరిగి రావమ్మా అంటూ నిమజ్జనం చేశారు. అనంతరం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎమె ్మల్యే సతీమణి సరోజన, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ చీటి స్వరూపలతో పాటూ ఆయా గ్రామాల మహిళా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బతుకమ్మ ఆటలాడారు. ఈ మేరకు మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# చిన్నారులకు పట్టాదారు పాసుబుక్ కాపీలను అందజేసిన జగిత్యాల అర్బన్ తహాశీల్దార్ ఎండి ఆరిఫ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం మోతె శివారులోని సర్వే నెం.34,విస్తీర్ణం 0.15 గుంటలు గల పట్టాదారు ఆది దేవకి మరణించినందున,కుమారుడు ఆది రంజిత్(11),కూతురు మనుశ్రీ(6) ల పేరుమీద విరాసత్ పట్టా మంజూరుచేసి,పాస్‌బుక్ కాపీలను అందజేసిన జగిత్యాల అర్బన్ తహాశీల్దార్ ఎండి.ఆరీఫోద్దిన్,నాయబ్ తహాశీల్దార్‌లు రాజేందర్‌రావు,యండి వకీల్.

# కార్మికులకు 10శాతం సబ్సిడి వెంటనే విడుదల చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పవర్‌లూం కార్మికులకు రావల్సిన బతుకమ్మ చీరల 10శాతం యారన్ సబ్సిడి వెంటనే కార్మికుల ఖాతలో జమ చేయాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముశం రమేష్ అన్నారు.సోమవారం చేనేత జౌళి శాఖ కార్యాలయం ఎదుట సిబ్సడి జమ చేయాలని కార్మికులు ధర్న చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్సిడిని ఖాతలో జమ చేయాలని ఎన్నో సార్లు వినతి పత్రం అధికారులకు అందజేయడం జరిగిందన్నారు.సెప్టెంబర్ 30వలోగా జమ చేయడం జరుగుతుందని అన్నారు.దసర పండుగను సంతోషంగా జరుపుకునే విధంగా హామి ఇచ్చారు.ఇప్పటి వరకు అమలు చేయలేక పోవడంతో కార్మికులు పండుగ రోజు నిరశ మిగిలిపోయిందని అన్నారు.బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేసి ప్రభుత్వనికి అందించిన,కార్మికులకు సబ్సిడి అందించడంలో అధికారులు విపలం అయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో కోడం రమణ, టెక్‌టైల్స్ పార్క్ యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్,జిల్లా అద్యక్షుడు నక్క దేవదాస్, రమేష్,మునిందర్,రాజమల్లు, సురేష్,అంజనేయిలు, ఐలయ్య, రాజశేఖర్,రమేష్, రాజు, గణేష్ కార్మికులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్‌కు పలువురి నాయకులు శుభాకాంక్షలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



స్వచ్ఛ సర్వేక్షణ్ 2022లో దక్షిణ భారతదేశంలో లక్షలోపు జనాభా మున్సిపాలిటిల విభాగంలో అవార్డు పోందిన సందర్భంగా క్యాంప్ కార్యాల యంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, పలువురు నాయకులు పుష్పగుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో వెంగళ శ్రీనివాస్,సిరిగిరి మురళి,కూర శ్రీధర్,రమణ,ఇజ్జగిరి,దత్తత్రి పాల్గొన్నారు.

# గొల్లపల్లి మండలంలోని గ్రామాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గ్రామాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా సోమ వారం జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకంగా నిలిచేది బతుకమ్మ పండుగ.తెలంగాణ ఆడపడచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక.బంధాలను అనుభం దాలను గుర్తు చేస్తూ,ప్రకృతిని ఆరాదిస్తూ,తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ.తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ.మహిళలు,పిల్లలు గ్రూపులుగా కలిసి ఘనంగా బతుకమ్మ వేడుకలు ఎంతో సంతోషంగా జరుపుకున్నారు.దాదాపు గత 1000 సంవత్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణ వాసులు జరుపుకుంటున్నారు.

**సద్దుల బతుకమ్మ**

చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగ



అత్యంత మనోహరంగా,ఆడపడుచులు అన్ని రకాల పూలతో బతుకమ్మను అలంకరించి నిష్ఠతో పూజలు చేసి గౌరిమాతను కొలిసారు. సాయం కాలం అందరూ తమ తమ బతుక మ్మలను ఒక చోట చేర్చి వాటి చుట్టూ తిరుగుతూ గౌరమ్మను పాటలతో కీర్తించారు.అనంతరం బతుకమ్మను వారి గ్రామాలలో ఉన్న చెరువులో గాని,నదిలో గాని నిమర్జనం చేసి వాయినాలిస్తూ పసుపును మంగళసూత్రాలకు,కుంకుమను నుదిటికి పెట్టుకుని నిండు నూరెళ్ల ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో చిన్నపెద్ద తేడా



లేకుండా అందరూ పాల్గొన్నారు.

# మహాగౌరి రూపంలో కనక దుర్గ అమ్మవారు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్న వరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగు తున్నాయి. ఇందులో భాగంగా 8వ రోజు సోమవారం కనక దుర్గ అమ్మవారు మహాగౌరి రూపంలో భక్తులకు దర్శన మిచ్చారు. వేద పండితులచే చిన్నారుచే సామూహిక కుమారిపూజ అనంతరం అభిషేకం నక్షత్ర హారతి,మహిళలు,భవాని దీక్ష స్వాములతో,భక్తులతో అమ్మవారు మండపం కిటకిటలాడింది.అనంతరం భక్తులకు అల్పాహారం అందించడం జరిగింది.సాయంత్రం దుర్గాష్టమి సందర్భంగా చండిహావనం ఘనంగా నిర్వహించారు.సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగిందని కనక దుర్గా సేవా సమితి సభ్యులు తెలిపారు.

# బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సతీష్

**ఎంపిపి నిధులతో బతకమ్మ ఘాట్, హైమాస్ లైట్స్ ఏర్పాటు**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలో ఊర చెరువు కట్టపై ఎంపిపి నిధుల నుండి అయిదు లక్షల యాభై వేల రూపాయలతో నిర్మాణం అయిన బతుకమ్మ తల్లి విగ్రహం, బతుకమ్మ ఘాట్, హైమాస్ లైట్లను ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ సోమవారం రోజన ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పువ్వులను దైవంగా పూజించే ఆచారం, సాంప్రదాయం కేవలం దేశంలో మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉన్నదని, ఆడపడుచులు అత్యంత ఇష్టంగా జరుపుకునే ఈ పండగకు ప్రభుత్వం సైతం చీరలను కానుకగా అందించి బతుకమ్మ సంబరాలను రెట్టింపు చేసిందన్నారు. గడిచిన రెండేళ్ళు కరోనాతో తీవ్ర ఇబ్బందుల పడిన ప్రజలకు ఈసారి దుర్గాదేవీ ఆశిస్సులతో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉన్నదని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, సర్పంచ్‌ల ఫోరం జక్కుల రవీందర్, ఎంపిటీసీల ఫోరం మిట్టపల్లి మల్లేశం, పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులు సాంబారి కొమురయ్య, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, రామోజు కృష్ణమాచారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాట్ల వద్ద బతుకమ్మ విగ్రహాల ఏర్పాట్లు

**బతుకమ్మ ఘాట్‌ల వద్ద పారిశుద్ధ్య పనులు**

**పరిశీలించిన జగిత్యాల మున్సిపల్ కమీషనర్ జి.గంగాధర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని బతుకమ్మ నిమజ్జనం చేయు చింతకుంట చెరువు,మోతె చెరువు బతుకమ్మ ఘాట్ల వద్ద బతుకమ్మ విగ్రహాలను సోమవారం ప్రతిష్ఠించారు.పట్టణంలోని అన్ని బతుకమ్మ ఘాట్ల వద్ద సౌండ్ సిస్టం,లైటింగ్,మంచినీరు,పారిశుద్ధ్య పనులకు సక్రమంగా నిర్వహించుటకు సంబందిత అధికారులను ఆదేశించిన మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్.వీరితో పాటు గౌరవ వార్డు కౌన్సిలర్ క్యాదాసు నవీన్,టిఆర్ఎస్ నాయకులు భోగ ప్రవీణ్,మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రాజేశ్వర్,అసిస్టెంట్ ఇంజనీర్లు శరణ్‌తేజ,ఎ.అనిల్,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ బాలే అశోక్,వర్క్ ఇన్స్‌పెక్టర్ సి.హెచ్ గజేంధర్,ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు డివై ఈఈ,ఎఈ లైన్‌మెన్లు ఉన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ మహిళలు ఎంతో ఇష్టంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను సోమవారం జూలపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మహిళలు సంతోషంగా సద్దుల బతుకమ్మను జరుపుకున్నారు. గ్రామ కూడళ్లలో బతుకమ్మలను పెట్టి ఒక్కొక్క



పువ్వేసి చందమామ అని తెలంగాణ సాంప్రదాయ పాటలు పాడుతూ సంతోషంగా సద్దుల బతుకమ్మను ఆడుకున్నారు. జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి తన స్వగ్రామంలో మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాలు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ ఆడపడుచులకు ఇష్టమైన పండుగ సద్దుల బతుకమ్మ పండుగ సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు సంతోషంగా జరుపుకున్నారు. గ్రామ కూడళ్లలో బతుకమ్మలను పెట్టి ఒక్కొక్క పువ్వేసి చందమామ మూడు జాములయ్యే చందమామ అనే పాటలతో కులహాలంగా సద్దుల బతుకమ్మను ఆడుకున్నారు. సుల్తాన్పూర్ గ్రామంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక సర్పంచి బూర్ల సింధుజ నర్సాపూర్‌లో సర్పంచి తంగేళ్ల స్వప్న మహిళలతో కలిసి బతుకమ్మ ఆటను ఆడారు. గౌరీ మాతకు పూజలు చేశారు.




## బతుకమ్మ ఘాట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త,గంగాధర



గంగాధర మండలం బూర్గుపల్లిలో సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మలు నిమజ్జనం చేయడానికి బతుకమ్మ ఘాట్‌ను చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా బతుకమ్మ ఆటలు ఆడే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు. తెలంగాణా సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు. తీరొక్కపూలతో బతుకమ్మను పేర్చి మహిళలు సౌభాగ్యంగా ఉండాలన్నదే ఈ సద్దుల బతుక్మ ఉద్దేశమని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాగి రమ్య మహిపాల్, సింగ్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, ఎంపిటిసిల ఫోర ం అధ్యక్షులు అట్ల రాజిరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పాటు పడాలి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



రాబోయే ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో కా ంగ్రెస్ పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా కృషి చేయాలని కా ంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి నర్సింగరావు తెలిపారు. మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో దుర్గా నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాతను సోమవారం నర్సింగరావు దర్శించుకోగా...పురోహితులు ఆశీర్వాచనం అందించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్‌సిసెల్ మండలాధ్యక్షుడు నేరేళ్ళ శ్రీనివాస్ నర్సింగరావుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బిజ్జారపు శ్రీనివాస్, అబ్దుల్ హఫీజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, తిపిరెడ్డి అంజిరెడ్డి, విడిసి అధ్యక్షుడు మెడిచెల్మెల రవి, నాయకులు భూమరెడ్డి, బి.నాగేష్, సుమన్, లక్ష్మిరాజం, సాయిరెడ్డి, చంద్రశేఖర్, రాము, నవీన్‌రెడ్డి, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

తిమ్మాపూర్,ప్రభాతవార్త :



తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగాయి. పోరండ్ల సర్పంచ్‌రెడ్డి త్రివేణి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద మహిళలు అందరూ బతుకమ్మకు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.రంగు రంగుల పువ్వులతో అందంగా పేర్చిన బతుకమ్మలతో నేల అంతా పూల వనాన్ని తలపించింది. మహిళలు అందరూ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సందగి చేశారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్,యంపీటీసీ గ్రామ మహిళలు అందరూ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నూతన మహిళ కమిటి నియమకం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో నూతన మహిళా కమిటిని సోమవారం నియమించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కా ంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరు కాగా నియమితులైన పట్టణాధ్యక్షురాలు, మండలాధ్యక్షురాలికు నియమక పత్రాలను అందజేశారు. కాగా కాంగ్రెస్ పట్టణాధ్యక్షురాలి అందె భవితరాణి, మండలాధ్యక్షురాలిగా చెన్నూరి నిర్మల, మల్లాపూర్ మండలాధ్యక్షురాలిగా కోటగిరి ప్రమోదిని, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షురాలిగా లక్కిడి నర్సక్కలు నియమకమయ్యారు. ఇట్టి నియమక పత్రాలను జిల్లా అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి నర్సింగరావు, కృష్ణారావులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నియమకమైన అధ్యక్షురాలు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి కాంగ్రెస్ సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేయాలని కాంగ్రెస్ హయంలో సిలిండర్ ధర ఎంత ఉందో ఇప్పుడు ఎంత ఉందో వ్యత్యాసం వివరించాలని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం టాక్స్‌మీద టాక్స్ వేసి రిజిస్ట్రేషన్ ధరలు పెంచి ధరణిలో ఉన్న భూమిని తీసివేసి రైతులను ఇబ్బందులకు గురి చేసి వేరే రాష్ట్రాలకు వెళ్ళి తెలంగాణ డబ్బులను వేరే రాష్ట్ర రైతులకు సహాయం చేయడం విడ్డూరమన్నారు. ఈరోజు మునుగోడు నియోజకవర్గ నోటిఫికేషన్ విడుదలైనందున ఇక్కడ నుండే కాంగ్రెస్ ప్రచారం మొద లెట్టాలని కలికట్టుగా కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని రాబోయే ఎన్నికల్లో కోరుట్ల నియోజక వర్గంలో కా ంగ్రెస్ జెండాను ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ నాయకులు రాంప్రసాద్, హఫీజ్, డా.బిజ్జారపు శ్రీనివాస్, అందె మారుతి, కొమ్ముల సంతోష్‌రెడ్డి, క్రాంతి కిరణ్, ఆనంద్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నరేష్, సంజీవ్, మహిళలు పాల్గొన్నారు.

## సిసిరోడ్ల నిర్మాణానికి భూమిపూజ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణానికి జడ్పిటిసి కంటం భారతి రమేష్ సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు సిసి రోడ్ల నిర్మాణానికి ఒక లక్ష యాభై వేలతో నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడానికి ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, ఉపసర్పంచ్ కోటి దేవరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కంఠం రమేష్, పుప్పాల నర్సయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఎలుక ఆశోక్‌గౌడ్, నాయకులు దేశెట్టి జీవన్, కోటి సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి రాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో కూడల వద్ద బతుకమ్మలు ఉంచి మహిళలు బతుకమ్మ పాటలతో కూడలు కోలాహాలంగా మారాయి. గ్రామంలో విద్యుత్ దీపాల మధ్య బతుకమ్మలు పాడుతూ మహిళలు తమ మాంగల్యం కాపాడాలని గౌరీమాతను వేడుకుంటూ పాటలు పాడారు. కోలాటాలతో మహిళలు ఆడుతూ చువర్‌లను ఆకట్టుకున్నారు.

## పేదల సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**-కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని 30 రెండు పడకల ఇళ్ళను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా నిరుపేద ప్రజలకు ఒక z రూపాయి కూడా ఖర్చు లేకుండా సకల వసతులతో ఇళ్ళు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. ఇన్నాళ్ళు పూరి గుడిసెల్లో నివసించిన నిరుపేదలు ఇప్పుడు ఆత్మగౌరవంతో జీవిస్తారాని తెలిపారు. సిఎం కెసిఆర్ పేదల పెన్నిదని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, అధికారులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సౌండ్ బాక్స్ కొలలా పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండల శివపల్లి టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నాల అనిల్ కుమార్, శనివారం రాత్రి మహిళల కొరిక మేరకు ఎనిమిది వేల విలువగల సౌండ్ బాక్స్‌ను బతుకమ్మ కోలాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాలసాని మల్లేష్‌గౌడ్,జంగం లక్ష్మణ్,రామంచ రవి, జంగం స్వామిలు పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**మండల ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి, జడ్పీటీసీ**

చిగురుమామిడి, ప్రభాతవార్త





చిగురుమామిడి మండలంలో సోమవారం రోజున సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. గత రెండు సంవత్సరాల పాటు కరోన వలన బతుకమ్మకు దూరంగా ఉండవల్సి వచ్చింది. ఈ సారి మాత్రం ఆనందోత్సాహాల నడుమ మహిళలు పూలను సమకూర్చుకొని, తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చుకొని సాంప్రదాయ దుస్తులు, డీజే సప్పుల్లతో, కోలాట నృత్యాలతో ఆడి పాడారు. మండల కేంద్రంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు బతుకమ్మ సంబరాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. లంబాడిపల్లి గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు ఎస్సై దాస సుధాకర్ చేతుల మీదుగా అందజేసినట్లు బండారుపల్లి తిరుపతి తెలిపారు. అన్ని గ్రామాల్లోని చెరువుల్లో నీరు నిండుగా ఉండటంతో చెరువుల్లో నిమజ్జనం చేశారు. పోయి రా బతుకమ్మ, పోయి రా గౌరమ్మా అంటూ వీడ్కోలు పలికారు. మండల ప్రజలకు ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## పోయిరా బతుకమ్మ ఊయ్యాలో... ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**పెగడపల్లి - ప్రభాతవార్త :**

తెలంగాణ పూల పండుగ సద్దుల బతుమ్మ సంబరాలు పెగడపల్లి మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాలలో సోమవారం సంబరాలు అంబరాన్నంటాయి. చిన్న పెద్దా తేడా లేకుండా కొత్త బట్టలు ధరించి వేడుకల్లో పాలుపంచుకున్నారు. మహిళలు తీరొక్క పూలతో పేర్చి బతుకమ్మలతో వాడవాడలు జాతర లాగా తలపించాయి. బతుకమ్మ మమ్మల్ని చల్లంగా చూడమ్మా అంటూ చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు. ఆనంతరం ఒకరినోకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.

## అమ్మవారికి బిల్వార్చన.. కుమారి పూజ





**జగిత్యాల కల్చరల్,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కాండేయ దేవాలయ ఆవరణలో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో గత 27 ఏళ్లుగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని మట్టితో తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం మహాపూజ,మంత్ర పుష్పం,అమ్మవారికి బిల్వార్చున కార్యక్రమం నిర్వహించారు.అలాగే శత చండీ హావనం,బలిహారణ,మహా పూర్ణాహుతి,నిర్వహించారు.వేద బ్రాహ్మణుల మంత్రోత్స రణల మద్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు,భక్తులు,కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## మహాగౌరీ అలంకారంలో అమ్మవారు

**వేములవాడ, ప్రభాతవార్త**



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు మహాగౌరీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవీ నవరాత్రుల్లో భాగంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు చేసుకున్నారు. సాయంత్రం నంది హనుమంతుడు వాహనంపై అమ్మవారి పెద్దసేవ ఊరేగించారు.

## అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని ఓదెలతో పాటు వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు రంగు రంగు పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామంలో గ్రామ పంచాయితీ సర్పంచులు, ఎంపిటిసిలు, పాలకవర్గం వారు బతుకమ్మ ఆడడం కోసం లైటింగ్స్ ఏర్పాటు చేసిన స్థలం కు మహిళలు బతుకమ్మను తీసుకువచ్చి సంతోషంగా ఆటపాటలతో, కోలాటాలతో ఆడి బతుకమ్మను సాగనంపినారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శీలం లక్ష్మణ్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ముదుగంటి రవీందర్‌రెడ్డి దంపతులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని అయ్యప్ప దేవాలయం వద్ద ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకొని,అనంతరం జగిత్యాల పట్టణం విద్యానగర్‌లో గల జయదుర్గ సేవ సమితి వారు ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ముదుగంటి రవీంధర్ రెడ్డి-ఉమ దంపతులు,వెంట ఆలయ కమిటీ సభ్యులు,యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## భద్రకాళీ ఆలయంలో టీబీజీకేఎస్ నాయకుల పూజలు



**రామగిరి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్జీ3 ఏరియాలోని భద్రకాళీ ఆలయ కమీటి సభ్యులు ఏర్పాటు చేసిన దర్గామాత వద్ద టీబీజీకేఎస్ నాయకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టుకు వేళ్ళే దారిలో ఉన్న శ్రీ భద్రకాళీ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భద్రకాళీ ఆలయ కమీటి సభ్యులు ఏర్పాటు చేసిన దర్గామాత వద్ద టీబీజీకేఎస్ ప్రధాన కార్యరద్శితో పాటు నాయకులు పింగిలి సంపత్ రెడ్డి, నాగేల్లి సాంబయ్య, జైపాల్‌రెడ్డి, కాంతాల కిషన్ రెడ్డి, బత్తుల రమేష్, రామ్మూర్తి, లింగారెడ్డి, కేశవరావు, ప్రభాకర్ రెడ్డి, వెంకటయ్య, శ్యామ్, పెద్ది సమ్మయ్యలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను చల్లగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు.

## బతుకమ్మతో చిన్నారి బొమ్మ...
### -అలరిస్తున్న బొమ్మ బతుకమ్మ

**తంగళపల్లి, ప్రభాతవార్త**



తంగళపల్లి మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మతో కూడిన చిన్నారి బొమ్మ చూపరులను విశేషంగా అలరిస్తోంది. మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఎంతో వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. మహిళలు తీరొక్క పూలతో రంగురంగుల బతుకమ్మలను వివిధ ఆకృతుల్లో పేర్చి ఆటపాటలతో ఎంతో ఆనందోత్సాహల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు. తంగళపల్లి మార్కెట్ ఏరియాలో మహిళలు వినూత్న రీతిలో బతుకమ్మలో చిన్నారి రూపంలో ఉన్న బొమ్మను ఉంచి బొమ్మ నెత్తిపై బతుకమ్మను ఏర్పాటు చేశారు. ఈ బతుకమ్మ చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను యువతులు, చిన్నారులు, మహిళలు ఎంతో ఆనందోత్సాహల మధ్య జరుపుకున్నారు.

## ఊరూరా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**ప్రభాతవార్త, గంగాధర**

గంగాధర మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తీరొక్కపూలతో ఇంటింటా బతుమ్మను పేర్చి కూడలి ప్రాంతంలో వాడవాడాల బతుకమ్మ ఆటలు ఆడారు. కోలాటాలు ఆడారు. చిన్న పెద్దా నూతన దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆటలు ఆడారు.ఎంతో ఆనందంగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణా సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఆటలు ఆడారు. ఎలాంటి బేదాభిప్రాయం లేకుండా పండుగ జరుపుకోవడం విశిష్టతను సంతరించుంకుంది. ఈ కార్యక్రమంలో మహిళలలు,యువతిలు పెద్ద సంఖ్యసంఖ్యలో పాల్గొన్నారు.

## హైమాస్ లైట్లను ప్రారంభించిన సర్పంచ్, ఎంపీటీసీ

**తంగళపల్లి, ప్రభాతవార్త**



తంగళపల్లి మండలం బాలమల్లుపల్లి గ్రామ పరిధిలోని ఎడ్లవానికుంటలో ఎంపీటీసీ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను సర్పంచ్ కస్తూరి లత తిరుపతిరెడ్డి, ఎంపిటిసి బైరినేని రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో హైమాస్ లైట్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, ఎల్లయ్య, కిషన్‌రెడ్డి, నరేందర్, ఎల్లయ్య, పర్శరాములు, రాజు, కనకయ్య, బాలయ్య, దేవరాజు, కొమురయ్య, రాజు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త**





మండలంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలను ఊరూరా వాడవాడలా మహిళలు ఎంతో వైభవోపేతంగా జరుపుకున్నారు. ఉదయాన్నే మహిళలు తీరొక్క పూలతో వివిధ రకాల ఆకృతుల్లో బతుకమ్మలను పేర్చి, వాటిపై పసుపుతో చేసిన గౌరమ్మలను నిలిపారు. అనంతరం స్థానిక కూడళ్లలో సాయంత్రం వేళల్లో మహిళలంతా బతుకమ్మలను ఒకచోట చేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... అంటూ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. ముఖ్యంగా యువతులు వివిధ రకాల నృత్యాలతో విశేషంగా ఆకట్టుకున్నారు. ఎంతో సంతోషంగా గ్రామాల్లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ శివారులోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. అనంతరం తమవెంట తీసుకువచ్చిన పిండివంటలు, సత్తిపిండిలను మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. బతుకమ్మ సంబరాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.





# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే సద్దులు బతుకమ్మ సంబురాలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మహిళలు కొత్త బట్టలు కట్టుకుని రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను తయారు చేసి ప్రధాన కూడళ్లు, ఆలయంలో ప్రాంగణాల్లో బతుకమ్మలు పెట్టి డిజె పాటలకు అనుగుణంగా పాటలు పాడుతూ బతుకమ్మ ఆటల ఆడుతూ వెళ్లి రావమ్మా బతుకమ్మ అంటూ సోమవారం కరీంనగర్‌లో బతుకమ్మను సాగనంపారు. మహిళల పట్టు చీరల ధగదగలు, పసిడికాంతుల మెరుపులు, యువతుల పట్టు పరికిణీల అందాలతో నగర వీధులన్నీ వర్ణశోభితమయ్యాయి. బతుకమ్మలతో పుడమితల్లి కొత్త సొగసులను దిద్దుకున్నట్లు కనిపించింది. కరీంనగర్‌లో 33వ డివిజన్‌లో మేయర్ క్యాంపు కార్యాలయం ముందు మేయర్ సతీమణి అపర్ణ, మహిళలు ఆడిపాడారు. పలుడివిజన్లలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మేయర్ యాదగిరి సునీల్‌రావు పాల్గొన్నారు. చైతన్యపురి కాలనీలోని శ్రీ మహాశక్తి ఆలయ ప్రాంగణంలో ఎంపి బండి సంజయ్‌కుమార్ సతీమణి అపర్ణ, మహిళలు బతుకమ్మలు ఆడారు. బోయవాడ చౌరస్తా, కమాన్ చౌరస్తా, టవర్‌సర్కిల్, ప్రకాశ్‌గంజ్, మంకమ్మతోట, విద్యానగర్, జ్యోతినగర్, సప్తగిరికాలనీ, చైతన్యపురి, ముకరంపుర, లక్ష్మీనగర్, గణేష్‌నగర్, కోతిరాంపూర్, కట్టరాంపూర్, భగత్‌నగర్ తదితర ప్రాంతంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలసి పోయే వరకు ఆటలాడిన మహిళలు తమ బతుకమ్మలను మేళ తాళాలు, మంగళ వాయిద్యాల తో ఊరేగింపుగా తీసుకువెళ్లి సమీపంలో ఉన్న మానేరు జలాశయం, మాన కొండూర్, కొత్తపల్లి, చింతకుంట చెరువులో నిమజ్జనం చేశారు. ఆయా కార్పోరేటర్లు, యువజన సంఘాలు, బతుకమ్మ నిమజ్జనానికి వాహనాలు సమకూర్చారు.























# దుర్గమాతలను దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

**- మంథని నియోకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని పూజలు**

**రామగిరి, అక్టోబర్ 03, ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా రామగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాతలను (ఏఐసీసీ కార్యదర్శి) మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివరాల్లోకి వెళ్ళితే ఆదివారం రాత్రి రామగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాతలను మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్‌తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా కల్వచర్లలోని దుర్గామాతను, అదే విధంగా బేగంపేట్, నవాబ్‌పేట్‌లో, అలాగే సెంటీనరీకాలనీలో వివిధ ఆలయాల్లో ఏర్పాటు చేసి దుర్గామాతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి నూతన వస్త్రాలను అందించారు. అనతరం మంథని నియోకవర్గంలోని ప్రజలను సుఖ సంతోషలతో చూడాలని దుర్గామాతను కోరారు. ఆయన వేంట కల్వచర్ల గ్రామాశాఖ అధ్యక్షలు కొలిపాక సారయ్య, మంథని నియోకవర్గ నాయకులు శశిభూషన్, మండల అధ్యక్షులు, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు, కల్వచర్ల ఎంపీటీసీ, పన్నూరు ఎంపీటీసీ కొప్పుల గణపతి, ఐఎన్‌టీయూసీ ఓసిపి2 ఫిట్ సెక్రటరీలు ఊయ్యాల కుమార్ స్వామి గౌడ్, మంగయ్య గౌడ్, యూనియన్ సీనియర్ నాయకులు పివి గౌడ్, మడ్డి రాజ్‌కుమార్, రాళ్ళబండి రవీందర్, ఉమ, పలువురు నాయకులు మహేశ్వర్ రావు, కుమార్, శ్రీనివాస్, అధిక సంఖ్యలో ఉన్నారు.



# ముగిసిన విహార హబ్ క్రికెటర్ టోర్నమెంట్

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** దుర్శేడ్ గ్రామంలో గత వారం రోజులుగా విహార హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఫైనల్ మ్యాచ్‌తో ముగిసింది. ఫైనల్స్‌లో గంగాధర మొదటి స్థానం, దుర్శేడ్ రెండవ స్థానంలో గెలుపొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కరీంనగర్ రూరల్ ఎంపిపి తిపర్తి లక్ష్మయ్య, బొమ్మకల్ సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్, విహారహబ్ నిర్వాహకులు భాస్కర్, గ్రామ సర్పంచ్ గాజుల వెంకటమ్మ - అంజయ్య, ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు హజరై గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ. 10వేలు, రెండవ బహుమతి రూ. 5000ల ప్రైజ్ మనిని అందజేశారు. అనంతరం దుర్శేడ్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినందుకు గ్రామ సర్పంచ్ గాజుల వెంకటమ్మ, ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావులను అతిధులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గతంలో కంటే ఘనంగా దసరా ఉత్సవాలు చేపడుతాం

**- రామగండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గతంలో కంటే ఘనంగా దసరా ఉత్సవాల ఈ ప్రాంతంలో చేపడుతామని రామగండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని పట్టణంలోని జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో దసరా ఉత్సవాల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న దసరా సందర్భంగా గోదావరిఖని పట్టణంలో జవహార్ లాల్ స్టేడియంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కళాకారులతో సంస్కృతిక కార్యక్రమాలు ప్రసజలందరినిఅలరించేందుకు కన్నుల పండుగగా దసరా ఉత్సవాలు చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, పాముకుంట్ల భాస్కర్, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, నారాయణదాసు మారుతి, దీటి బాలరాజు, జెవి రాజు, ఆడప శ్రీనివాస్, ఇనుముల సత్యం, మోహిద్ సన్నీ, నీరటి శ్రీనివాస్ తదితరులున్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలను తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

**- అంబేద్కర్ అందరివాడని అయనను యువత ఆదర్శంగా తీసుకోవాలి**



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** డాక్టర్ బి.అర్ అంబేద్కర్ అందరివాడని అయన ను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసి డాక్టర్ బి.అర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.అర్ అంబేద్కర్ దళిత జాతికి చెందిన వాడు కాదని అయన ప్రపంచ దేశాల్లో అందరివాడన్నారు. భారత రాజ్యంగాన్ని రచించిన గొప్ప మహనీయుడని సూచించారు. అమన రచించిన రాజ్యంగం వల్లేనే పదవులు వచ్చాయాన్నారు. అలాంటి మహనీయ మన దేశంలో పట్టుడం మనందరికి గర్వకారణం అన్నారు. డాక్టర్ బి.అర్ అంబేద్కర్ మాల సంఘం అధ్వర్యంలో ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య రాజేష్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షడు చీటి వెంకట్రావ్, సర్పంచ్ శారదలింగారెడ్డి, ఉపసర్పంచ్ ముస్తఫా, వెంకటేశ్వర అలయ చైర్మెన్ కటకం రాజేష్, డాక్టర్ బి.అర్ అంబేద్కర్ నాయకులు ఉయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి, ఉయ్యాల శోభన్, అయా గ్రామాల సర్పంచులు వనతడుపు అంజయ్య, కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, దుంపల నర్సు రాజనర్సయ్య, చెప్యాల నర్సయ్య, సరికెల్లా మల్లారెడ్డి, నూతిపెల్లి ముత్తయ్య, ధమ్మా భీమారెడ్డి, ఎంపీటీసీలు బోడ గంగాధర్, ప్రియాంకసురేష్, మాధురిగోపాల్, పీఎసీఎస్ చైర్మెన్లు సింగిరెడ్డి నర్సారెడ్డి, జగన్‌మోహన్‌రావు, డాక్టర్ బి.అర్ అంబేద్కర్ అధ్యక్షులు, కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు, కుల సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.



# గ్రామాలను అభివృద్ధి చేస్తేనే ప్రజలు ఆదరిస్తారు

**- టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిక్కాల రామారావు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు ఐకెపి సెంటర్ ఆవరణలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి మంత్రి కేటిఆర్ నిరంతరం కృషిచేస్తున్నారని వెల్లడించారు. మంత్రి కేటిఆర్ సహకారంతో అంకిరెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతామని పేర్కొన్నారు. ఈ నిధులను మంజూరు చేసిన మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, ఏఎంసి చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సర్పంచులు ముచ్చంతల కమల గోపాల్‌రెడ్డి, నర్సయ్య, వేణుగోపాలరావు, ఎంపిటిసి రాజిరెడ్డి, నాయకులు ముత్యంరెడ్డి, కొత్త సంతోష్, విట్టల్‌రెడ్డి, సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఆర్డీవో మాధురికి సీనియర్ సిటీజన్ల సన్మానం



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవో ఆర్.డి మాధురి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సీటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, జిల్లా అంబుడ్స్ పర్సన్ కే.కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో ఆర్.డి మాధురిని ఘనంగా సన్మానించి అభినందించారు. వారు మాట్లాడుతూ జగిత్యాల డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారంలో, వయోవృద్ధుల కేసుల పరిష్కారంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ ఆదర్శ ఆర్డీవోగా ప్రజల మన్నలను పొందుతున్నారని, అలాగే భూసేకరణ అధికారిగా, ధర్మపురిఇ దేవస్థానం, నేషనల్ హైవే, కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు వేగవంతంగా చేయడంలో చేస్తున్న కృషి ఎనలేనిదని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, జిల్లా అంబుడ్స్ పర్సన్ అధికారి కే.కృష్ణారెడ్డి, ఆర్డీవో కార్యాలయం ఏవో. రాజ్‌మనోహర్ రెడ్డి, జగిత్యాల డివిజన్ కాన్సిలియేషన్ అధికారి పి. హన్మంత్‌రెడ్డి, సీనియర్ సీటిజన్స్ ఉపాధ్యాక్షుడు బొల్లం విజయ్, ప్రధాన కార్యధర్శి గౌరిశెట్టి విశ్వనాథం, సంయుక్త కార్యదర్శి డిండిగాల విఠల్, యాకూబ్, సత్యనారాయణ, రాజగోపాల్ చారి, వెలముల ప్రకాష్, కరుణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రీ మెట్రికల్ స్కాలర్ షిప్‌ల కోసం మైనారిటీ విద్యార్థులు ఈ నెల 15లోగా దరఖాస్తులు సమర్పించాలి

**- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేరాజ్ మొహమ్మద్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ప్రీ మెట్రికల్ స్కాలర్ షిప్‌ల కోసం ఈ నెల 15లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మేరాజ్ మొహమ్మద్ నేడోక ప్రకటనలో పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వ ప్రి మెట్రిక్ స్కాలర్ సిప్‌లు 1 నుంచి 10వ తరగతి చదువుతున్న పాఠవాల మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా కొత్తగా రిజిస్ట్రేషన్ కోసం లాగిన్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించేందుకు ఈ నెల 15 వరకు గడువు పొడగించటం జరిగిందని, ఆన్‌లైన్‌లో సంబంధిత డాక్యుమెంట్స్ అప్ లోడ్ చేసి నమోదు చేయాలని, నమోదు చేసిన దరఖాస్తుతోపాటు సంబంధిత డాక్యుమెంట్స్ చదువుతున్న పాఠశాలలో ఇవ్వాలని, అలాగే ఆన్‌లైన్‌లో ఇన్స్టిట్యూట్ స్థాయి ధ్రువీకరణ ఈ నెల 31లోగా చేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## మల్లన్న ఆలయం శుద్ధి చేసిన ఆలయ పాలకవర్గం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన ఓదెల శ్రీభ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి ఆలయానికి మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు అపవిత్రం చేశాడని మల్లన్న ఆలయాన్ని శుద్ధి చేసి స్వామివారి చిత్రపటానికి పాలతో ఆలయ పాలకవర్గం శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.... ఆదివారం మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు ఆలయాన్ని అపపవిత్రం చేశారని సోమవారం ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఆలయం ముందు శుద్ధి చేసి మల్లిఖార్జున స్వామి చిట్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. మాజీ ఎమ్మెల్యే రమణ రావు ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి కొరకు మల్లిఖార్జున స్వామి దేవాలయం ముందు ప్రమాణం చేస్తా అని మల్లిఖార్జున స్వామి చిత్రపటంకు పదే పదే దీని మీద ప్రమాణం చేయడాన్ని మేము ఆలయ పాలకవర్గం, భక్తులందరం తీవ్రంగా ఖండిస్తున్నామని, భేషరతుగా విజయ రమణ రావు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ ఉనికి కోసం దేవుడి మీద ప్రమాణం ఏంటి ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని ప్రమాణాలు ఇమనలు కాదని నిన్ను రెండు సార్లు ఒడగొట్టి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డిని ప్రజలు ఎందుకు గెలిపించారో అర్థం కావడం లేదా...? నీకు పెద్దపల్లి అభివృద్ధి ఎమ్మెల్యే దాసరితోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ధర్మకర్తలు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కనికిరెడ్డి సతీష్, దాసరి రాజన్న, చింతం వెంకటస్వామి, కర్రె కుమారస్వామి, మూడెత్తుల శ్రీనివాస్, రౌతు స్వర్ణలత జలపతి, నాయకులు చింతం మొగిళి, రాచర్ల కుమార్, మార్క రవి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## రాజారం ఎర్నాకులం రామస్వామి ఆలయ అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజూరు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం రాజారం గ్రామంలోని గుట్టపై వెలిసిన పురాతన శ్రీ ఎర్నాకులం రామస్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 50లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు రాజారం గ్రామ సర్పంచ్ ఎడపల్లి సుగుణ, నాయకులు అశోక్ తెలిపారు. కామన్ గుడ్ ఫండ్ ద్వారా ఆలయ అభివృద్ధికి నిధులు సమకూర్చుతున్నట్లు ఈ మేరకు దేవదాయ శాఖ కమీషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కాగా ఎన్నో దశాబ్దాలుగా గుట్టపై వెలిసిన శ్రీ ఎర్నాకులం రామస్వామి ఆలయంలో ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకలను చుట్టుపక్కల మండలాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు. ప్రజా ప్రతినిధులు సైతం వచ్చి వేడుకల్లో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకుంటారు. ఇక్కడ భక్తులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఆలయ అభివృద్ధి చేయాలంటూ దశాబ్ధలుగా గ్రామస్థులు చేస్తున్న ప్రయత్నాలు సిఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో నెరవేరిందని, ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సిఎం కేసీఆర్ పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్‌లతో పాటు నిధుల మంజూరుకి ప్రత్యేకించి కృషి చేసిన మల్యాల జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, కేటిఆర్ తిరుపతిలకు సర్పంచ్ ఎడపల్లి సుగుణ అశోక్, ఆలయ కమిటి చైర్మన్ నవ గోపి, కమిటి కార్యదర్శి బోదాసు తిరుపతిలు కృతజ్ఞతలు తెలిపారు.



## జమ్మికుంట పట్టణంలో బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

సద్దుల బతుకమ్మ వేడుకలలో భాగంగా బతుకమ్మ విశిష్టతని తెలుపుతూ బతుకమ్మ అంటే ఆశీర్వాదాలను పొందడం దీవించడం అని అర్థమని బ్రహ్మకుమారి నిర్మల అక్కయ్య, ప్రణీత అక్కయ్యలు అన్నారు. బతుకమ్మ అంటే ప్రకృతిని ఆరాధించేటువంటి దేవి రూపంలో కలవటం వికసించే పూల యొక్క సుగంధంతో బతుకమ్మని అలంకరిస్తామని, అవికసించే పువ్వులు ఇచ్చే సందేశం ప్రతి ఒక్కరిలో కూడా ఆనందం సంతోషంతో వికసించి చిరునవ్వుతో ఉండాలని అటువంటిది పూలతో అలంకరించే బతుకమ్మ పూలని చూడగానే అందరికి అందగా ఆకర్షణీయంగా అనిపిస్తూ ఉంటుందన్నారు. పూలు ఉత్సాహాన్ని, ఆశని, సంతోషాన్ని కలిగిస్తాయని అలాగే ప్రతి మనిషిలో కూడా గుణాల యొక్క సుగందాన్ని కలిగి ఉంటూ సంతోషంగా ఉంటూ సంతోషపరిచేటువంటిదే బతుకమ్మ అని, ప్రతి పువ్వు యొక్క విశిష్టిత దేనికి ఉంటుందని అలాగే ప్రతి మనిషిలో ఉన్నటువంటి విశేష శక్తులు ఎవరిది వారివే ఉంటాయని చాలా విశేషమైనటువంటి వారు ఏపువ్వు ఇంకో పువ్వుతో పోల్చుకోదని అలా ఎవరు ఎవరితో పోల్చుకోకుండా ఉండటం ఎవరి విశేష శక్తులను వారు కలిగి ఉండటమే, ఈ పువ్వులు ఇచ్చేటువంటి సందేశం అని తెలిపారు. సుగంధ భరితమైనటువంటి పుష్పంలా ఎప్పుడు నవ్వుతూ సంతోషంగా జీవితాన్ని కొనసాగించటమే బతుకమ్మ పండుగ అని అన్నారు.



## పండుగ పూట విషాదం...

### -చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

### - శోకసంద్రంలో కుటుంబీకులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన తంగళపల్లి మండలంలోని మండపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన యాస రాయనర్సు(55) అనే వ్యక్తి సోమవారం మధ్యాహ్నం చేపల వేటకు వెళ్లి తిమ్మలకుంట చెరువులో ప్రమాదవశాత్తూ గల్లంతయి మృతిచెందాడు. ఆయన మృతితో పండుగ పూట గ్రామంలో విషాదం నెలకొంది. మృతునికి భార్య విజయ, ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఈ నిరుపేద మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, గ్రామస్తులు కోరుతున్నారు.





## భక్తురాలి సెల్‌ఫోన్‌ను అప్పగించిన ఏఎస్ఐ

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం దర్శనం చేసుకొని లడ్డు ప్రసాద కౌంటర్ వద్ద తన సెల్ ఫోన్ ఎక్కడో పోయిందని తెలుసుకున్న కోరుట్లకు చెందిన భక్తురాలు రమ స్థానిక అవుట్ పోస్ట్‌లో ఉన్న ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్‌కు సమాచారం అందించగా ఆయన వెంటనే తమ సిబ్బందితో ఆలయ పరిసరాలలో గాలించగా దొరికిన ఫోన్‌ను భక్తురాలు రమకు అప్పగించారు.



## ఊరు వాడా వైభవంగా బతుకమ్మ... బతుకమ్మా... ఉయ్యాలో....

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంలో సద్దుల బతుకమ్మ పండుగ అత్యంత వైభవంగా జరిగింది. మల్యాల మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన బతుకమ్మ





ఘాట్‌లో రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించగా పూల పండుగ సందర్భంగా బతుకమ్మ ఆడిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘాట్ వద్ద బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో... అంటూ పాటలు పాడి భక్తిశ్రద్ధలతో ఆనందోత్సహాల మధ్య బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అంతకుముందు గ్రామంలో వాడవాడలా రంగ రంగ వైభవంగా బతుకమ్మలను నెత్తిన పెట్టుకుని మహిళలు, యువతులు ఊరేగింపులతో పాటలతో నృత్యాలతో ఊరేగింపుగా తరలివచ్చి పండుగను కన్నుల పండుగా నిర్వహించారు. మండల వివిధ గ్రామాల్లో కూడా బతుకమ్మ సంబరాలను వైభవంగా జరుపుకున్నారు. అనంతరం తాము తెచ్చుకున్న తీపి పదార్థాలతో ఒకరికి ఒకరు అందించుకుని శుభాకాంక్షలు తెలుపుకుని, తమ ఆత్మీయ బంధాన్ని మరింత బలంగా పెరగాలని ఆశీస్తూ సంతోషాలతో పాలుపంచుకున్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంతో పాటు అన్ని గ్రామాలలో సోమవారం ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను నిర్వహించారు. బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో... అంటూ పాటలు



పాడి భక్తిశ్రద్ధలతో ఆనందోత్సహాల మధ్య బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అంతకుముందు గ్రామంలో వాడవాడలా రంగ రంగ వైభవంగా బతుకమ్మలను నెత్తిన పెట్టుకుని మహిళలు, యువతులు ఊరేగింపులతో పాటలతో నృత్యాలతో ఊరేగింపుగా తరలివచ్చి పండుగను కన్నుల పండుగా నిర్వహించారు. మండల వివిధ గ్రామాల్లో కూడా బతుకమ్మ సంబరాలను వైభవంగా జరుపుకున్నారు. అనంతరం తాము తెచ్చుకున్న తీపి పదార్థాలతో ఒకరికి ఒకరు అందించుకుని శుభాకాంక్షలు తెలుపుకుని, తమ ఆత్మీయ బంధాన్ని మరింత బలంగా పెరగాలని ఆశీస్తూ సంతోషాలతో పాలుపంచుకున్నారు.

## తాగిన మత్తులో పడిపోయి ఉన్న సింగరేణి కార్మికుని కుటుంబానికి డబ్బు అప్పగింత

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఓసిపి 3 పంప్ ఆపరేటర్ ఇప్ప శంకర్ విఠల్‌నగర్ ఏరియాలో మద్యం మత్తులో ద్విచక్రవాహనంపై వస్తుండగా అతన్ని రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా 550 టెస్ట్‌లో నిర్ధారణ అయ్యింది. మద్యం మత్తులో ఉన్న అతడు మత్తులో పడిపోగా, అతని వద్ద సింగరేణి లాభాల వాటాకు సంబంధించిన 95వేల రూపాయల డబ్బు ఉండటాన్ని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ సమక్షంలో ఎస్ఐ నాగరాజు శంకర్ కుటుంబ సభ్యులకు ఆ డబ్బును అందించి నిజాయితీ చాటుకున్నారు.

## గౌడ సంఘం అధ్యక్షుడిగా అశోక్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

గంగారం గ్రామ సంఘము అధ్యక్షుడిగా మేడి అశోక్ ఉప అధ్యక్షులుగా పేరుమాండ్ల కనుకయ్య గౌడ్, సభ్యులుగా మేడి సదయ్యగౌడ్, మేడి శ్రీనివాస్‌గౌడ్, పాలకుర్తి పర్శరాములు గౌడ్, మేడి సతీష్‌గౌడ్, మేడి రాయమల్లు గౌడ్, వీరగోని రాజయ్యగౌడ్,ముంజాల రాయమల్లుగౌడ్, ఎరుకొండ కొమురయ్యగౌడ్, మేడి లింగయ్యగౌడ్‌లను ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యులందరితో కలిసి గౌడ సంఘం అభివృద్ధికి తోడ్పడతానని ఆయన అన్నారు. ఆయన ఎన్నికకు సహాయపడిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మృతుని తండ్రి బిట్టు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## దుర్గాదేవికి మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలం లోని ఆమ్మక్కపేట గ్రామంలో నవదుర్గ మండపాన్ని సోమవారం కోరుట్ల నియోజకవర్గ జన సమితి పార్టీ ఇంచార్జి కంతి మోహన్ దర్శించి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గ కమిటి సభ్యులు విగ్రహ దాత జిల్లాపెల్లి పావని సురేష్ కంతి మోహన్‌రెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ విద్యార్థి విభాగ అధ్యక్షుడు జిల్లపెల్లి దిలిప్‌కుమార్, జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, పార్టీ మండల అధ్యక్షుడు కంతి రమేష్, రైతు నాయకుడు ఏశాల గంగారెడ్డి, నాయకులు వినోద్, పులి చింటూ, శేషు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం జడ్పీచైర్మన్ పూజలు

మంథని - ప్రభాతవార్త



శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో సోమవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో వారికి వేదపండితులు శాలువతోత సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి కృపతో అందరు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, దేవాలయం చైర్మన్ మార్వాక చంద్రకళతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్లతో లబ్దిదారుల్లో ఆనందం

మంథని రూరల్ - ప్రభాతవార్త



ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పెన్షన్ల ద్వార లబ్దిదారులు ఆనందోత్సాహాలతో ఉన్నారని మండలంలోని బిట్టుపల్లి గ్రామ సర్పంచ్ పోగుల సదానందం అన్నారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కొత్తగా మంజూరైన పెన్షన్లను ఆయన లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిట్టుపల్లి గ్రామానికి 26కొత్త పెన్షన్లు మంజూరైయ్యాయని దసరా పండుగ ముందు కొత్త పెన్షన్లు రావటంతో లబ్దిదారులు ఆనందంలో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా అర్హులైన వారికి పెన్షన్లు రానిపక్షంలో వారికి త్వరలో మంజైరైయ్యేవిధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# కార్మిక లోకం నాయకున్ని కోల్పోయిన వేళ

### అటుగా వచ్చిన నాయకత్వం ఓదార్చకపోవడం గమనార్హం

రామగిరి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త



కార్మికుల్లో మంచి కార్మికునిగా గుర్తింపు కార్మిక సంఘంలో మంచి నాయకునిగా రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఉద్యోగి కొలిపాక మురళి (టీబీజీకేఎస్ సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా కొనసాగుతూ) చెరగని ముద్రను వేసుకున్నారు. విధుల్లో మచ్చలేని ఉత్తమ ఉద్యోగిగా తన విధుల నిర్వహణలో క్రమ శిక్షణ సంస్థకు తన వంతు కృషితో అకింత భావంతో చేసిన సేవలకు గుర్తింపుగా సంస్థ గతంలో బేస్ట్ వర్క్‌మేన్‌గా 2021లో అవార్డును ఆర్జీ3,ఏపిఎల జీఎంల చేతుల మీదుగా అందుకున్నారు. ఈయన గత వారం రోజుల క్రితం అకాల మరణం పొందారు. దీంతో ఒక్కసారిగా కార్మిక లోకమే కాదు. స్థానిక అధికారులు కూడా దిగ్భ్రాంతికి గురయ్యారు. తన పార్థివ దేహంను కాడసారి చూసేందుకు కార్మిక లోకంతో పాటు పలువురు తోటి అధికారులు, ఆయా యూనియన్‌లోని అధికారులు స్థానికంగా ఉన్నవారెవ్వరు రాణి వారే లేరు. అయితే ఈయన కోల్పోయిన వేళ కొలిపాక మురళి కార్మికునిగా, గుర్తింపు కార్మిక సంఘంలో (టీబీజీకేఎస్ సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా కొనసాగుతూ) నాయకునిగా మంచి ఉద్యోగిగా చేసిన సేవలను మననం చేసుకున్నారు. అటుగా వచ్చిన నాయకత్వం ఓదార్చకపోవడం గమనార్హం కొలిపాక మురళి విధుల్లోనే కాదు అధికారులు కేటా యించిన పనులను చాకచక్యంగా నిర్వహి స్తారని మంచి గుర్తింపు ఉంది. అదే విధంగా కార్మికులకు ఎదనై సమస్య వచ్చిన తన దైన శైలీలో సమస్యలను పరిష్కరించే సత్తాను కలిగిన వ్యక్తిగా ముద్రను ఉద్యోగి కొలిపాక మురళి (టీబీజీకేఎస్ సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా కొనసాగుతూ) వేసుకున్నారు. అదే విధంగా గుర్తింపు సంఘంలో మంచి నాయకునిగా పేరు గాయించారు. ఇలాంటి వ్యక్తి నాయకుడు అకాల మరణం పొందితే ఇటుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలో పాల్గోన్నడంకు వచ్చిన గుర్తింపు సంఘం లోని ప్రధాన (ముఖ్య) నాయకత్వంలోని నాయ కులు మరణించిన నాయకుని ఇంటివైపు చూడక పోవడం విడ్డూరంగా ఉన్నదని కార్మిల్లోంచి వివిధ కార్మిక సంఘాల్లోని కార్యక ర్తల్లోంచి, నాయకుల్లోంచి గుసగుసలు వినిపిం స్తున్నాయి. అంతే కాదు అతను గుర్తింపు సంఘంలో కార్మికునిగా, నాయకునిగా అనేక సేవలును అందించారు. అలాంటి వ్యక్తి అకాల మరణం పొందితే మరణించిన రోజు అంటే కుదరలే అనుకున్న అనుకుందాం. ఇప్పటికైనా సంఘంలోని ముఖ్యనాయకత్వంలో చలనం వచ్చి బాధిత కుటుంబంను పరామర్శించడంకు వెళ్తారో చూడాలి.

## అమెరికాలో తెలుగువారి బతుకమ్మ సంబరాలు

మంథని - ప్రభాతవార్త



బతుకమ్మ సంబరాలు ఎల్లలుదాటి అమెరికాలో తెలుగువారు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకునా న్నరు. అమెరికాలోని టెక్సాస్ స్టేట్‌లోని అస్టిన్ సిటిలో మంథని పట్టణానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి కూతురు నిఖితరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకున్నారు. తెలుగువారందరు ఒకచోటికి చేరుకుని తీరొక్క పూలతో బతుకమ్మను తయారు చేసి చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలందరు సంబరంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సంబరాల్లో మంథని కి చెందిన మరికొంత మంది మహిళలు ఉండగా మిగిలిన వారు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు కావటం విశేషం. ఏది ఏమైన ఎల్లలుదాటి వెల్లిన మన సంస్కృతిని మరిచిపోకుండా బతుకమ్మ సంబరాలు జరుపుకున్న నిఖిత రెడ్డిని పలువురు అభినందించారు.

## బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించిన జడ్పి చైర్మన్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలోని గుండారం రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ నిమజ్జన ఘాటును సోమవారం పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పరిశీలించారు. సింగరేణి సిఎస్ఆర్ నిధులు 42లక్షల రూపాయలతో నిర్మించిన బతుకమ్మ ఘాటను ఆయన పరిశీలించారు. అంతకు ముందు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ బతుకమ్మ ఘాటుకు నిధులు మంజూరు చేసినందుకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, ఎంపిపి కరాచకొండ లక్ష్మి రవి, స్థానిక సర్పంచ్ ఆకుల ఓదెలు, సింగల్ విండో చైర్మన్ ఈనుగంటి భాస్కర్ రావు, జూలపల్లి సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ బాద్రపు మల్లేష్, ఆకుల గట్టయ్య తదితరులున్నారు.

## సమస్యలు పరిష్కారించాలని మాజీ ఎమ్మెల్యేకు విఆర్ఎల వినతి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సమస్యలు పరిష్కారించాలని కోరుతూ విఆర్ఎ ఐక్య వేదిక పిలుపు మేరకు మెట్‌పల్లి డివిజన్ మండలంలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మూడు మండలాల విఆర్ఎలు మెట్‌పల్లి డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గత 71రోజులుగా దీక్ష నిర్వహిస్తున్నారు.. కాగా సోమవారం విఆర్ఎలు మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములుని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయబద్దమైన విఆర్ఎల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేసి వారి ప్రమోషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డివిజన్ జెఏసి గోరుమంతుల సుధాకర్, కో చైర్మెన్ పుర్రె వినోద్, కెస్ రఫీ, బొరిగం గంగాధర్, మూడు మండలాల విఆర్ఎలు పాల్గొన్నారు.

## శేషవాహనంపై స్వామి వారి దర్శనం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి బ్రహోత్సవల భాగంగా సోమవారం అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8గంటలకు రక్షాబంధనము, ఋత్విక్ వరణము, అంకురా రోపణము, ధ్వజారోహణము వేద పండితుల చే ఘనంగా నిర్వ హించారు. రాత్రి 7గంటలకు భేరి పూజ, అగ్ని ప్రతిష్ఠ, దేవతాహ్వానము, బలిహరణము, రాత్రి 8గంటలకు శేష వాహనంపై శ్రీ స్వామి వారి ఊరేగింపులో దర్శనమిచ్చారుఅలయ అర్చకులు, అలయ కమిటి అధ్యక్షుడు విఠల్ రెడ్డి, కోడం శ్రీనివాస్, నాయకులు సంగీతం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ మండలం జూలపల్లికి చెందిన కొత్తపల్లి లక్ష్మి అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వైద్య ఖర్చుల నిమిత్తం 2.50లక్షల రూపాయల ఎల్‌ఓసి మంజూరు అయ్యింది. ఈ మేరకు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ వ్యక్తిగత సహాయకుడు నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి ఎల్‌ఓసిని సోమవారం అందజేశారు.





# పోయిరా బతుకమ్మ...

* ఘనంగా బతుకమ్మ సంబరాలు
* అంబరాన్నంటిన సద్దుల వేడుకలు
* మహిళలతో నిండిన ఆట స్థలాలు
* ఆకట్టుకున్న ఆడపడుచుల ఆటపాటలు
* గౌరమ్మకు పూజలు చేసిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి



కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలతకు ప్రతీక బతుకమ్మ బతుకునిచ్చే బతుకమ్మ వేడుకలను కాగజ్‌నగర్ మండలంతో పాటు పట్టణంలో సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఆడ పడుచులు బతుకమ్మ పాటలతో ఆలరించారు. ఉదయం నుండి కాగజ్‌నగర్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. ప్రజల తమ తమ ఇళ్లలో తీరొక్క పూజలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆయా కూడళ్లలో దతుకమ్మలను చేర్చి బతుకమ్మ ఆడుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటు పాటలు పాడారు. ఆట పాటలతో గ్రామాలన్నీ మార్మోగాయి. రాత్రి సమయంలో బతుకమ్మలను సమీపంలోని వాగులు, చెరువులలో నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. గౌరమ్మను భక్తి శ్రద్ధలతో గంగమ్మ ఒడిలో చేర్చారు. వచ్చే ఏడు మళ్లీ రావమ్మా అంటూ వీడ్కోలు పాలికారు. మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల ఆధ్వ ర్యంలో సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు చేశారు. ఆట లాడేందుకు అవ సరమైన ప్రదేశాలలో ఎంపిక చేసిన లైట్లను అమర్చారు.

**గౌరమ్మకు పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు..**

సద్దుల బతుకమ్మ వేడుకలను ఎస్పియం క్రీడామైదానంలో ఘంనగా నిర్వహించారు. తీర్కొ పూజలతో అందంగా పేర్చుకొని బతుకమ్మలతో మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో పట్టణంలోని కోనేరు నిత్యాన్నదాన సత్రం, తెలంగాణ చౌక్, శివాజి, లారీ చౌరస్తా, రాజీవ్‌గాంధీ చౌరస్తా, సర్‌సిల్క్ చౌరాస్త, రామ్‌మందిర్ చౌరస్తాలలో బతుకమ్మలను ఏర్పాటు చేసి బతుకమ్మల వద్ద ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి పూజలు చేశారు. గౌరమ్మ బతుకమ్మకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి, జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కోనేరుచారిటబుల్‌ట్రస్టు చైర్మన్ కోనేరు వంశీ, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు ప్రసాదం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, ఉత్సవ కమిటి నిర్వాహకులు, ఎస్పియం ప్రతినిధులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.







## మంచిర్యాల వార్త



## బతుకమ్మ చీరల పంపిణీ

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని జడ్పీటీసీ అనిల్ జాదవ్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలను సోమవారం మండలంలోని రాజుర గ్రామంలో పంపిణీ చేశారు. ప్రజల సంక్షేమం కోసం టీఆర్ఎస్ అన్ని రకాలుగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనితా వసంత్ జాదవ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## సబ్ ఇన్స్‌పెక్టర్‌కు సన్మానం

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని కుప్టి నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నేరడిగొండ సబ్ ఇన్స్‌పెక్టర్ మహేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయను శాలువాతో ఘనంగా సన్మానించారు. నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలని, పోలీసు శాఖ సహకరించాలని రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన వీడీసీ చైర్మన్ నవీన్‌చారి, కోశాధికారి ఆకుల లచ్చన్న, సభ్యులు బాధ వెంకటరమణ, నరేష్, అంబకంటి లచ్చన్న, గంగాధర్, హరిదాస్, రమణయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని వాంకిడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వాంకిడి మాజీ గ్రామ సర్పంచ్ మరల రాజన్న కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈవిషయం తెలుసుకున్న టీపీసీసీ సభ్యులు నియోజక వర్గ ఇన్‌చార్జి అడే గజేందర్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ కొటేష్ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ముథోల్,ప్రభాతవార్త

ముథోల్ క్యాంపు కార్యాలయంలో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ముథోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జి. విఠల్‌రెడ్డి సోమవారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషిచేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖాలీద్ మక్దుం, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు సంజయ్, గౌతం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల వారోత్సవాలు

పెంబి,ప్రభాతవార్త

వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా పెంబితండా మరియు ఆక్టోనిమాడ గ్రామాలలో వన్య ప్రాణుల గురించి అటవీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. అటవీ జంతువులను వేటాడడం నేరమని, జంతువులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంట పొలాలలో జంతువుల కొరకు విద్యుత్ తీగలు అమర్చవద్దని అన్నారు. అడవి జంతువుల వల్ల మనుషులకు, పెంపుడు జంతువులకు హాని కలిగితే అటవీశాఖకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి శ్రీనివాస్,ఎఫ్‌బిఓ ఆసీష్, గ్రామ సర్పంచ్ కరుణ విలాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను వీడి టీఆర్ఎస్‌లో చేరికలు

జైనథ్, ప్రభాతవార్త

మండలంలో పలువురు సోమవారం కాంగ్రెస్ పార్టీని వీడి టీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే జోగురామన్న పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చారు. ఈసందర్భంగా జైనథ్ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ 10 కాంగ్రెస్ పార్టీకి చెందిన దాంపెల్లి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీని వదళి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జైనథ్ బస్టాండ్ నుంచి వాగ్దేవి స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, సర్పంచ్ దుమాల దేవన్న, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, జైనథ్ పీఏసీఎస్ డైరెక్టర్ అడేలు, టీఆర్ఎస్ మండల జనరల్ సెక్రటరీ గణేష్‌యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తంయాదవ్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, గడ్డం జగదీశ్‌రెడ్డి, పి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మన్నయాదవ్ పాల్గొన్నారు.





# ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసుల బడఖాన

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్న జిల్లా ప్రత్యేక సాయుధ బలగం వారికి శారీరకంగా మానసికంగా ఉల్లాసం, ఉత్సాహంను కలిగించేందుకు జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ బడఖాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం మండలంలోని అడ ప్రాజెక్టు వద్ద పోలీసు సిబ్బందితో ఆట పాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రాత్రి పగలు ఎల్లప్పుడు విధి నిర్వహణలో ఉండే పోలీసులు చిన్న చిన్న ఆనందాలు గడిపే సమయం లేక ఒత్తిళ్లకు గురవుతున్నారని కుటుంబం యొక్క మంచి చెడులకు అందుబాటులో ఉండలేక విధులను అంకిత భావంతో నిర్వహిస్తున్నారని అన్నారు.

ఈ నేపథ్యంలో అందరూ కలిసి ఒకచోట మమేకం కావడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పిలు శ్రీనివాస్, కరుణాకర్, జిల్లాలోని సీఐలు, ఎస్‌ఐలు, ఇతరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## సమాజానికి పాత్రికేయులే మార్గదర్శకులు

### - జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి



రహమాన్‌ను సన్మానిస్తున్న జడ్పి చైర్మన్

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

సమాజానికి పాత్రికేయులే మార్గదర్శకులని జడ్పి చైర్మన్ కోవలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెండోసారి టీయూడబ్ల్యూ(ఐజేయు) జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్ రహమాన్‌ను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి పాత్రికేయులు వారధిగా ఉంటు ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. జర్నలిస్టు రంగంలో గ్రామీణ విలేఖరిగా రహమాన్ చేరి జిల్లా సంఘం జర్నలిస్టు సభ్యుడిగా ఎన్నిక కావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జిల్లా ఫోరం అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, ఏఎంసి చైర్మన్ మల్లేష్, సహకార సంఘం చైర్మన్ అలిబిన్ అమ్మద్, కోఆప్షన్ సభ్యుడు అమన్, టీఆర్ఎస్ నాయకులు షబ్బీర్, సాలాం, అహ్మద్, నజీర్, జీవన్, తదితరులు ఉన్నారు.



## బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు ఘన సన్మానం

జైనూర్,ప్రభాతవార్త

జైనూర్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ సాయన్నను టీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. ప్రాంత ప్రజలకు శాఖపరంగా అంకిత భావంతో సేవలందిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, తహసీల్దార్‌గా అందించిన సేవలను కొనియాడారు. శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. బదిలీపై కెరమెరి తహసీల్దార్‌గా వెళ్తున్నందుకు మంచి పేరు దక్కించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంలో మండల కోఆప్షన్ సభ్యులు ఫెరోజ్‌ఖాన్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆత్రం శంకర్, కనక గంగారాం, నాయకులు అజ్జులాల, ఖందారె బాలాజి, దేవురావు, షేక్ ఫజల్, షేక్ హైదర్, పెందూర్ లచ్చు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మాలీ సంఘం నాయకులు

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్పను మాలీ సంక్షేమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగెరె శ్యామ్‌రావు ఆధ్వర్యంయలో మాలీ సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెంచుతున్న గిరిజన జీ.వో(33) 10శాతంలో అత్యంత వెనుకబడిన మాలీ కులస్థులకు చోటు కల్పించాలని ఎమ్మెల్యేకు వారు విన్నవించారు. ఈ విషయమై ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సానుకూలంగా స్పందించి సమస్యను ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, మాలీలను ఎస్టీ జాబితాలో కలుపుటకు తనవంతు కృషిచేస్తామని తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలీ సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన మాలీ సంక్షేమ సంఘం నాయకులు

## ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి

### - మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు సుజాయిత్ ఖాన్

కెరమెరి, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలని మాన హక్కుల వేధిక జిల్లా అధ్యక్షుడు సుజాయిత్ ఖాన్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలపై ఆరా తీశారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు సరిపడ పడకలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గర్భిణిలకు, ఇతర రోగులకు ఎన్ఎస్‌డీఏఎస్ లాంటి సెలాల్‌ను అందుబాటులో లేకపోవడంతో ఆసుపత్రి సిబ్బంది ప్రైవేటు మెడికల్‌ల నుండి తెచ్చుకోవాలని చీటీలు రాసిస్తున్నారని ఆరోపించారు. పేదరికంలో ఉన్న ప్రజలు గత్యంతరం లేక బయట నుండి తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో సెలాల్ పెట్టుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ కోఆప్షన్ సభ్యుడు కుద్బుద్దిన్ ఉన్నారు.



## ఛత్రపతి జయంతి వేడుకలను అధికారంగా నిర్వహించాలి

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

ఛత్రపతి శివాజి మహరాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని అరె సంక్షేమ సంఘం నాయకులు కోరారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో శివాజి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శివాజి దేశచరిత్రలోనే గొప్ప యుద్ధ వీరుడి, మహామేధావి అని, గెరిల్లా యుద్ధాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి అని కొనియాడారు. శివాజి జయంతిని (ఫిబ్రవరి 19)ని పక్క రాష్ట్రాలను మహారాష్ట్ర,కర్నాక,గోవా రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించి సెలవు ప్రకటిస్తున్నాయని గుర్తుచేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం శివాజి జయంతిని ధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలని ఆరె కులస్థులను ఓబీసి జాబితాలో చేర్చాలని పలు డిమాండ్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం జిల్లా జైరాం, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు దాదారాం, నాయకులు బిక్కాజి, శ్రీనివాస్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

కెరమెరి,ప్రభాతవార్త

మండలంలోని ఖైరి గ్రామానికి చెందిన కావడె గణపతి, లింగూడ గ్రామానికి చెందిన మున్నాజి, సుర్జాపూర్ గ్రామానికి సక్కుబాయి, సుల్తాన్‌గూడ గ్రామానికి చెందిన ఇస్మాయిల్‌లకు సోమవారం రోజు ఎంపీడీఓ కార్యాలయంలో జడ్పిటిసి దుర్పతబాయి, ఎంపీపీ మోతిరాం, వైస్ ఎంపిపి అబ్దుల్ కాలాంను సీఎం రిలీప్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గెడెం సోము, నాయకులు దందు, మడావి భరత్‌భూషన్, పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు ఆటలను స్ఫూర్తిగా ఆడాలి

జైనూర్,ప్రభాతవార్త

క్రీడాకారులు ఆటను స్ఫూర్తిగా తీసుకొని ఆడాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని జెండాగూడ గ్రామానికి ప్రతీ యేటా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించే వాలిబాల్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఆటలు ఆడె సమయంలో క్రీడా స్ఫూర్తిగా ఆడాలన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు మంచి ప్రతిభను కనబర్చి ఉన్నత స్థాయి క్రీడా పోటీల్లో రాణించాలని పిలుపు నిచ్చారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర హాజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, నాయకులు జాడి రవీందర్, మెస్రం అంబాజిరావు, జాదవ్ దయాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ వేడుకలు

రుద్రంగి, ప్రభాతవార్త :



తెలంగాణలో మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా రుద్రంగి మండలంలోని మానాల దెగావత్ తండా, గైదిగుట్ట తండా, బడితండా తదితర గ్రామాలలో బతుకమ్మ వేడుకలను మహిళలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉదయాన్నే లేచి తీరొక్క పూవుతో బతుకమ్మను పేర్చి గ్రామ ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మను ఉంచి ఆటపాటలతో, చప్పట్లతో ఆడి అనంతరం ఊరి చివరలో ఉన్న చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున పండుగ వాతావరణం నెలకొంది. మహిళలకు స్థానిక ఎంపిపి గంగం స్వరూపారాణి మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్య, వైస్ ఎంపీపీ పీసరి చిన్న భూమయ్య, సర్పంచ్ మానస, ఎంపిటిసి గంగిబాయ్ తదితరులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు అంటరాన్నంటాయి. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ప్రధాన కూడలిలో పెట్టి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటలు ఆడారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి పసుపుతో గౌరమ్మను పెట్టి భక్తిశ్రద్ధలతో పూజించారు. ఎక్కడా లేనివిధంగా పూలను పూజించే సంప్రదాయం తెలంగాణలో ఉండడం విశేషం. ఈ బతుకమ్మ వేడుకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సర్పంచ్‌లు విద్యుత్ లైట్లను అమర్చగా విద్యుత్ కాంతుల్లో బతుకమ్మ సంబరాలు కొనసాగాయి. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువుల్లో, కుంటల్లో నిమజ్జనం చేశారు. ఇంటి నుండి వెంట తెచ్చుకున్న పిండి పదార్థాలను ఒకరికొకరు ఇచ్చుకుంటూ వాయినాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, మహిళలు, యువతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత బోనాలు

చందుర్తి, ప్రభాతవార్త :



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండల కేంద్రంలో దుర్గామాత బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలతో ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. పోతరాజుల నృత్యాలు భారీ ఊరేగింపు మధ్య అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, ఎంపీటీసీ పులి రేణుక సత్యం, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పొన్నాల శ్రీనివాసరావు, మాజీ సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్, నాయకులు సిరికొండ మల్లయ్య, లింగాల మల్లయ్య, మొగిలి రవి, చిలుక భూమేష్, లింగాల రాజయ్య, రాజు, మల్లేశం, హన్మయ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారంలో ఆడంబరంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో సద్దుల బతుకమ్మ సంబురాలు ఆడంబరంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం బతుకమ్మ వేడుకలు మిన్నంటాయి. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని గ్రామాల్లోని మహిళలు, యువతులు తీరొక్క పూలను సేకరించారు. ఉదయం ఇండ్లలో ఉపవాస దీక్షలుండి ప్రత్యేక పూజలు చేపట్టి అనంతరం చూడచక్కని బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చారు. సాయంత్రం వేళ గ్రామాల్లోని ఆయా ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో..., వొక్కెసి.. పువ్వేసి... చందమామ, రెండు జాములాయే చందమామ అంటూ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ కోలాటాల, డిజె సౌండ్స్ నము ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. బతుకమ్మ సంబురాలతో గ్రామాల్లో సందడి వాతావరణం కనిపించింది. పిల్లలు టపాసులు కాలుస్తూ బతుకమ్మ వేడుకల్లో సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో చెరువులు, మానేరు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అచ్చుకో వాయినం, పుచ్చుకో వాయినం అంటూ మహిళలు ఒకొకరికొకరు ఆలింగనం చేసుకంటూ సత్తుల వాయినాలు ఇచ్చిపుచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## తీరొక్క పూలతో బతుకమ్మలను అలకరించిన మహిళలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సద్దుల బతుకమ్మ వేడుకలు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం ఘనంగా జరిగాయి. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను ఉదయాన్నే వారి వారి ఇండ్లలో పేర్చారు. ఉపవాస దీక్షలు ఉండి సాయంత్రం వేళ పారిశ్రామిక ప్రాంంలోని ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలు చూడచక్కంగా కనిపించాయి. ఈ సారి యువతులు మరింత ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలు బతుకమ్మ విశిష్టతను పాటల రూపంలో వినిపిస్తూ ఆటలు ఆడారు. అనంతరం బతుకమ్మలను స్థానిక గోదావరితోపాటు ఆయా చెరువులు, కుంటలు, అంతేగాకుండా ఆలయాల వద్ద నిమజ్జనం చేశారు. కాగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

యైటింక్లయిన్‌కాలనీలో...

సద్దుల బతుకమ్మ యైటింక్లయిన్‌కాలనీలో ఘనంగా జరిగాయి. మహిళలు ఇండ్లలో వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళ కాలనీలోని ప్రధాన కేంద్రాల్లో బతుకమ్మలను ఏర్పాటు చేసి ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకలను పురసనకరించుకొని తంగళపల్లి మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి దంపతులు బతుకమ్మను పట్టుకొని వేడుకల్లో పాల్గొనగా, ఎంపీపీ పడగల మానస తీరొక్క పూలతో రంగురంగుల బతుకమ్మను పేర్చారు. పాల్గొన్నారు.

## అవినీతికి కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే దాసరి

మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి నియోజకవర్గంలో అవినీతి పాలనను పెంచి పోషిస్తున్న సూత్రధారి కర్త కర్మ క్రియ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ధ్వజమెత్తారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్నారని ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయ రమణారావు మాట్లాడారు. ఎమ్మెల్యే తమ్ముడి బార్యకు సబ్సిడీ ట్రాక్టర్ ఇప్పిస్తే వ్యవసాయశాఖ అదికారులు వాపస్ తీసుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. అందుకు జిల్లా కేంద్రంలో వ్యవసాయశాఖకు సంబంధించిన రేకులు ఎత్తుకుపోయిన విషయం నిజంకాదా అని మండి పడ్డారు. ఇసుక అవినీతిపై ఓదెల మల్లన్న ప్రమాణం వ్యవహారంలో ఎమ్మెల్యే పోలీసులను అడ్డం పెట్టుకుని తనతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మానేరు పరివాహక ప్రాంత పరిసర గ్రామాలలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తూ ఉపాది పొందుతున్న వారికి నేను వ్యతిరేకం కాదని, ట్రాక్టర్లను యధేచ్ఛగా నడుపుకోవచ్చుని, లారీల ద్వారా ఇసుక రవాణా చేయనివ్వబోమని అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అవినీతికి పాల్పడుతూ అక్రమంగా ఇసుక, చెరువులో మట్టిని, గుట్ట మట్టిని అనుమతులు లేకుండా అమ్ముకుంటున్న ఎమ్మెల్యే అవినీతి పాలన ప్రజలకు స్పష్టమవుతోందన్నారు. నియోజకవర్గంలో ట్రాక్టర్లకు ట్యాక్స్ గానీ, సీజ్ చేసిన దాఖలాలు లేవన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కృతజ్ఞతగా 1400 ఇసుక ట్రాక్టర్లకు రూ.25000 టాక్స్ కట్టాలని లేదంటే విజిలెన్స్ ద్వారా సీజ్ చేయిస్తున్నాడన్నారు. గతంలో 600 రూపాయలకు దొరికే ఇసుకను 2000 రూపాయలకు పెరగడానికి ప్రధాన కారకుడు ఎమ్మెల్యే దాసరి మనోమర్‌రెడ్డేనని ఆరోపించారు. గుడిలో ప్రమాణం చేయకుండా పోలీసులతో హౌజ్ అరెస్ట్ చేసినట్లు ఫోటోలకు ఫోజులిచ్చినంత మాత్రాన అవినీతి డ్రామా ప్రజలందరికి తెలిసిందేనన్నారు. తన బంధువులకు గానీ, కాంట్రాక్టర్ అవతారమెత్తి ఎన్నో అవినీతి అక్రమాలు చేశాడన్నారు. సమావేశంలో మాజీ ఎంపిపి గోపగాని సారయ్య, సుల్తానాబాద్ మండల జడ్పీటీసీ మినుపాల స్వరూపారాణి ప్రకాశ్‌రావు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు భూషనవేన సురేష్, అంతటి అన్నయ్య, దన్నాయాక్ దామోదర్, మూల ప్రేమ్‌సాగర్, సయ్యద్ మస్రత్, సాయిరి మహేందర్, కట్కూరి సంపత్, తూముల సుభాష్, తాడూరి శ్రీమాన్, బొడ్డుపల్లి శ్రీనివాస్, పుదరి చందు, దొడ్డుపల్లి జగదీష్, ఎండి కలీమ్, బోడకుంట శంకర్, కొమ్ము శ్రీనివాస్, మాదాసు సతీష్‌రెడ్డి, రజినీకాంత్, గంగుల వెంకటేష్, ఆళ్ల సుమన్‌రెడ్డి, బైరి రవి, తిరుపతి, రవి, వీరేశం, మసూద్ తదితరులున్నారు.

## దమ్ముంటే సాక్ష్యాధారాలతో నిరూపించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అసత్యపు ఆరోపణలుమానుకుని దమ్ముంటే సాక్ష్యాధారాలతో నిరూపించాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడారు. నిజాయితీపరుడుని కాబట్టే పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి రెండవసారి అసెంబ్లీకి పంపించారన్నారు. దోచుకున్నందుకునే మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును ఇంట్లో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ ప్రజలపై నిజమైన ప్రేమ ఉంటే రెండు రూపాయలకే ఇటుక అమ్మేలా పోరాటం చేస్తే మద్దతిస్తానని పేర్కొన్నారు. చదువుకోలేదు కాబట్టి సభ్యత సంస్కారం తెలియక ఇతరులపై వ్యక్తిగత విమర్శలు చేసే అలవాటు పోలేదని మండిపడ్డారు. విజయరమణారావు వక్రబుద్ధి, అవినీతి ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. ఇసుక టెండర్లు పూర్తి కాగానే రీచ్‌ల సందర్శన అంటూ హడావుడి చేసి కొన్ని నెలలుగా ఎందుకు ఇంట్లో కూర్చున్నావో చెప్పాలన్నారు. ఎన్ని ప్రమాణాలు చేసినా తలకిందులుగ తపస్సు చేసినా ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో ఎంపిపిలు స్రవంతి శ్రీనివాస్, బాలాజీ రావు, ి సంపత్, మోహన్‌రావు, రమా రాంగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రామ్మూర్తి, ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రేమ్ చందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్‌లు సందీప్‌రావు, గజవెల్లి పురుషోత్తం, పట్టణాధ్యక్షుడు రాజ్‌కుమార్, టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై ఆసరి మహేష అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. శ్రీరాంపూర్ బహిరంగ సభలో సిఎం కెసిఆర్ సింగరేణి కార్మికులకు సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికే సింరగేణిలోని భూములు, క్వార్టర్స్ అన్ని అన్యాక్రాంతం అవుతున్నాయని, అందుకని సింరగేణి కార్మికులకు సొంతింటి కల నెరవేర్చడం కోసం యూనియన్ ఆధ్వర్యంలో నిరవధికక నిరాహార దీక్ష చేయగా, రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం కావాల్సుకొని దీక్షను భగ్నం చేసిందని అన్నారు. మళ్లీ సిఎం కెసిఆర్ కార్మికుల సొంతింట కలను నెవరేర్చడం కోసం బహిరంగ లేఖలు వ్రాయడం జరుగుతుందని, దానిలో ప్రతీ కార్మికుడు భాగస్వామ్యం కావాలని, సంతకాలు చేసి ఇవ్వాలని, సంతకాలు చేసిన పత్రాలనన్ని కూడా సిఎం దృష్టికి తీసుకెళ్లి సొంతింటి పథకం సింగరేణి కార్మికులకు ఎందుకు ఇవ్వాడ వివరించి దాని అమలు కోసం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మెండే శ్రీనివాస్, కారం సత్తయ్య, ఆసరి మహేష్, వంగల రాములు, బీమానాయక్, రవి కిరణ్, బుచ్చయ్య తదితరులున్నారు.

## సింగరేణి కార్మికులను కడుపులో పెట్టుకొని కాపాడుతున్న సిఎం కెసిఆర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సకల జనుల సమ్మెతో తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులంటే సిఎం కెసిఆర్‌కు ఎంతో ప్రేమాభిమానమని, అందుకే వారిని కడుపులో పెట్టుకొని కాపాడుతున్నారని తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం ఓసిపి కృషి భవన్‌లో నిర్వహించిన అమ్మవారి బోనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. సింగరేణి సంస్థపై ఉండాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు దుర్గాదేవి అమ్మవారి కృప, దయ ఉండాలని వేడుకున్నారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబాలు, రామగుండం ప్రజలు చల్లంగా ఉండేలా దీవించాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ఆర్జీ2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, కార్పొరేటర్ శంకర్ నాయక్, నాయకులు మేడి సదయ్య, ఇనుముల సత్యం, జెవి రాజు, ఎట్టం క్రిష్ణ తదితరులున్నారు.

## జిఎం కార్యాలయంలో సద్దుల బతుకమ్మ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహర్ హాజరై మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూలను పూజించే పండుగ సద్దుల బతుకమ్మ అని, తెలంగాణలో ఈ సంస్కృతి మమేకమై ఉన్నదని జిఎం అన్నారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, డిజిఎం సివిల్ ధనుంజయ, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, మహిళా ఉద్యోగులున్నారు.

## ఓసిపి 3 దుర్గాదేవి ఆలయంలో చండీ హోమం, మహా అన్నదానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 దుర్గా దేవి ఆలయంలో సోమవారం చండీ హోమం, మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బోనాలు శివసత్తుల నృత్యాలు, డప్పు చప్పుళ్లతో అమ్మవారి పూజ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా చేపట్టారు. ఏరియా జిఎం ఎ.మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓసిపి 3 గనికి కేటాయించిన లక్ష్యాలను అధిగమించి ఉద్యోగులందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన వేడుకున్నారు. అనంతరం కృషి భవన్ ఏరియాలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో జిఎం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్జీ 2 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం ఎస్.సాంబయ్య, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మోహన్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, మెనేజర్ డి.రమేష్, సంక్షేమాధికారి సురేందర్, వివిధ కార్మిక సంఘాల నాయకులు, గని అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

కరీంనగర్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలోని సోదరీ సోదరీమణులకు జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ,గణపతి సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జమ్మికుంటలోని ఆమె నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## అల్ఫోర్స్‌కు స్వచ్ఛ విద్యాలయ్ పురస్కార్

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో పాటిస్తున్న ప్రమాణాల ఆధారంగా స్వచ్ఛ విద్యాలయ్ పురస్కార్ అవార్డును అందుకున్నట్లు విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. స్థానిక వావిలాలపల్లిలో సోమవారం అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి హాజరై మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో అల్ఫోర్స్ పాఠశాలకు అత్యుత్తమ పాయింట్లతో 5స్టార్ రేటింగ్‌తో స్వచ్ఛ విద్యాలయ పురస్కార్‌కు ఎంపికై అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగిందన్నారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచి విలువలు గూర్చి నేర్పించి వాటిని పాటించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అల్ఫోర్స్ విధ్యాసంస్థల్లో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా విధ్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.

## రామన్నపేటలో హైమాస్ లైట్ ప్రారంభం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో మండల పరిషత్ నిధుల ద్వారా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్‌ను సోమవారం సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ దుమ్ము అంజయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో అన్ని గ్రామాలలో మౌళిక వసతుల ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సర్పంచ్ దుమ్ము ఆనంద్, నాయకులు బైరగోని రమేష్, ఏఎంసి మాజీ డైరెక్టర్ పోతరాజు నగేష్, పాక్స్ డైరెక్టర్ రమేష్, ఉపసర్పంచ్ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలంలో బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండలంలో అన్ని గ్రామాల్లో మహిళలు తీరొక్క పువ్వుతో బతుకమ్మలను అందంగా పేర్చి ఇంటి ముంగిళ్ళలో గ్రామ కూడలిలో పెట్టి మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. ఎంగిలి పూలతో ప్రారంభమైన సద్దుల బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజుల అనంతరం వైభవంగా ముగిశాయి. బతుకమ్మ వేడుకల్లో చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు ఆడారు. మహిళలు నూతన వస్త్రాలు, బంగారు ఆభరణాలు ధరించి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ ఆడిన అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికి ఒకరు వాయనమిచ్చి పుచ్చుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ బైరగోని లావణ్య గ్రామ సర్పంచులు న్యాత విజయ, అంచ సుమ, కల్పన, ఏనుగుల జమున, దప్పుల లక్ష్మి, మహిళా ఎంపిటిసిలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆట ఆడారు.

## "రుద్రంగి" సినిమా పోస్టర్ రిలీజ్ పట్ల పలువురు రుద్రంగి వాసుల హర్షం..

రుద్రంగి, ప్రభాతవార్త :




సమయి ఫిలిమ్స్ వారు నిర్మిస్తున్న "రుద్రంగి" అనే సినిమా ఫస్ట్ లుక్‌తో సోమవారం పోస్టర్ రిలీజ్ కావడంతో రుద్రంగి మండల కేంద్రంలో పలువురు నాయకులు యువకులు అట్టి సినిమా పట్ల హర్షం వ్యక్తం చేశారు. జగపతిబాబు ప్రధాన పాత్రలో తమ ఊరి పేరుతో నిర్మిస్తున్న ఈ సినిమాకు అజయ్ కుమార్ దర్శకత్వం వహించగా జగపతిబాబు, మమత మోహన్‌దాస్, విమల రామన్, ఆశిష్ గాంధీ, ఘానవి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్ర పోషించడంతో పాటు రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు టి.తిరుమల్ నటించడంతో స్థానిక నాయకులు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫస్ట లుక్‌లో జగపతి బాబు "రుద్రంగి నాది" అనే పవర్ ఫుల్ డైలాగ్ ఉండడంతో యువత పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో ఆ డైలాగ్ పోస్ట్ చేయడంతో పాటు తమ స్టేటస్‌లో పెట్టి హల్చల్ చేశారు. త్వరలో రాబోతున్న ఈ సినిమా మంచి లాభాలతో విజయవంతం కావాలని పలువురు ప్రజాప్రతినిధులు, యువకులు ఆకాంక్షించారు.

## దుర్గామాతను దర్శించుకున్న ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ దుర్గామాత అమ్మవారి పూజలు గత ఎనిమిది రోజులుగా వివిధ అలంకారాలతో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్దలతో ప్రజలందరూ అమ్మవారిని ఆరాధించడం మంచి కార్యక్రమం అన్నారు. ఆ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండి వర్షాలు సకాలంలో సమృద్ధిగా పడి, పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, ఎంపిటిసి పులి రేనుక సత్యం, డిసిసి ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, నాయకులు దారం చంద్రం, డబ్బెటి వెంకన్న, చిలుక భూమేష్, దేవుడు మల్లేశం, ఉలిసే ప్రసాద్, తూమ్ మధు, లక్కర్సు శేఖర్, తోట నరేష్, లింగంపల్లి వెంకటేశం

# పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**– రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీనివాస రాజు**



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీనివాసరాజు అ ధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బి అధికారులతో కలిసి కలెక్టరేట్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం తీగల వంతెన అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, ఆర్అండ్‌బి ఈఈ సాంబశివరావు, కాంట్రాక్టర్లు, ఆర్అండ్‌బి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దసరా తర్వాతే రేషన్ బియ్యం



**సిరిసిల్ల, ప్రభాతవార్త:** జిల్లాలో రేషన్ దుకాణాల ద్వారా ఈరోజు నుండి బియ్యం పంపిణీ చేయాలని అధికారులు నిర్ణయించారు. ఆహార భద్రత కార్డులో పేరులో ఉన్న ఒక్కో లబ్ధిదారుడికి ఐదు కిలోల చొప్పున ఇవ్వనున్నారు. అయితే కేంద్రంలో మరో మూడు నెలల పాటు ఉచితంగా ఇస్తామన్న అదనంగా 5 కిలోల బియ్యంపై అధికారికంగా ఉత్తర్వులు రావాలని అయినా కానీ ఆన్లైన్లో ప్రతి కార్డుదారుడికి 10 కిలోలు కనిపిస్తుందని ప్రతి రేషన్ లబ్ధిదారుడికి 10 కిలోలు ఇస్తామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేందర్‌రెడ్డి తెలిపారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా పేదల ఆకలి తీర్చడానికి రేషన్ షాపుల ద్వారా అదనంగా ఇవ్వడానికి పథకం ప్రారంభించింది. సెప్టెంబర్ వరకు గడువు ముగియడంతో మరో మూడు నెలల పాటు ఉచిత బియ్యం అందించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని పొడిగించింది. అందుకు సంబంధించిన ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంలో 344 రేషన్ దుకాణాలు ఉండగా వీటి ద్వారా సుమారు ఒక లక్ష 75 వేల రేషన్ కార్డుదారులు ఉన్నారు. రాష్ట్ర రేషన్ బియ్యం కోటా మరియు కేంద్ర రేషన్ బియ్యం కోటా కలుపుకొని ప్రతినెలా రేషన్ కార్డు లబ్ధిదారులకు 10 కిలోల చొప్పున ఇవ్వనున్నారు. దీనికోసం 5 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం అవసరం పడతాయని జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో ఉన్న రేషన్ డీలర్లకు గోదాముల నుండి రేషన్ బియ్యం కొంతమేర కోటా చేరాయని ఈరోజు నుండి బియ్యం పంపిణీ సరఫరా చేస్తారని మిగతా అర్బన్ గ్రామాల్లో కోటా అందని షాపుల నుండి పండుగ తర్వాతే పంపిణీ జరిగే అవకాశం ఉందని జిల్లా పౌరసరఫరాల అధికారి తెలిపారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడిన మేయర్ సతీమణి**





**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** కరీంనగర్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ సంబరాలు జరిగాయి. తీరొక్క పూలను తెచ్చి బతుకమ్మను అందంగా పేర్చి నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సమేతంగా ఆనందోత్సహాల మద్య సద్దుల బతుకమ్మను జరుపుకున్నారు. సోమవారం నగరంలో ప్రథమ పౌరురాలు యాదగిరి సునీల్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న 33వ డివిజన్ భగత్‌నగర్‌లో సద్దుల బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. నగర మేయర్ సతీమణి ప్రథమ పౌరురాలు మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొని సందడి చేశారు. మహిళలు, యువతులు, చిన్నారులతో కలిసి అపర్ణరావు డిజె, దాండియా పాటలతో ఆడిపాడారు. సద్దుల బతుకమ్మను నెత్తిన పెట్టుకుని మానేరు డ్యాంలో నిమజ్జనం చేసి పోయిరావమ్మ బతుకమ్మ మళ్లీ రావమ్మ బతుకమ్మ అంటూ వీడ్కోలు పలికారు. అనంతరం మహిళలతో కలిసి పసుపుతో చేసిన గౌరమ్మను మహిళలకు పెట్టి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆకర్షణగా నిలిచారు.





# అర్జీలను పరిశీలించిన వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజలు సమర్పించిన అర్జిలను పరిశీలించిన వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నేడు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌లు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచరాదని, దరఖాస్తు తిరస్కరణ గురైన సందర్భంలో పూర్తి వివరాలను వెల్లడించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులున్నారు.

## జగిత్యాలలో ప్రెస్ భవనం కోసం మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వినతి

**- మంత్రిని కలిసిన జగిత్యాల ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా పాత్రికేయుల కోసం జిల్లా కేంద్రంలో ప్రెస్ భవనం కేటాయించాలని జగిత్యాల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కోరారు. సోమవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు జగిత్యాల ప్రెస్‌క్లబ్ 2021 ప్రతినిధులు కరీంనగర్‌లోని మంత్రి నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జగిత్యాల ప్రెస్‌క్లబ్ 2021 అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ధ్యావర సంజీవరాజు, టీ డబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు జైపాల్, ప్రతినిధులు తిరునగిరి శ్రీనివాస్, అనంతుల కాంతరావు, గుర్రం చంద్రశేఖర్, రేణికుంట శ్రీనివాస్, మెన్నేని రవీంధర్‌రావు, మేన్నేని శ్రీనివాస్‌రావు, ప్రవీణ్‌లు కలిసి మంత్రికి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ జిల్లా ప్రెస్ భవనం కోసం కొత్త కలెక్టరేట్‌కు సమీపంలో వెంటనే తాత్కాలికంగా ప్రభుత్వ భవనంకు కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు సిపారస్ చేశారు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో నిషేదాజ్ఞల కొనసాగింపు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేదాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలను ఈ నెల 01 నుంచి నవంబర్ 01 వరకు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి మరింత పొడగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఐపిసి 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## హైకోర్టు జడ్జిని కలిసిన జగిత్యాల సీనియర్ సిటిజన్స్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** హైకోర్టులో న్యాయమూర్తిగా నియమితులైన పుల్ల కార్తీక్ తొలిసారిగా స్వగ్రామం జగిత్యాల పట్టణానికి రాగా సోమవారం ఉదయం జగిత్యాల జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, జిల్లా అంబుడ్స్ మెన్ పర్సన్ కందుకూరి కృష్ణారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జికి పుష్పగుచ్ఛాలు అందజేసి పట్టు శాలువాలతో సన్మానించారు. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా సీనియర్ సీటిజన్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ హైకోర్టు జడ్జికి వివరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డివిజన్ సీనియర్ సీటిజన్స్ చట్టం కాన్సిలియేషన్ అధికారి పిసి హన్మంత్ రెడ్డి, డిందిగాల విఠల్, సీనియర్ న్యాయవాది జంగిలి మల్లికార్జున్, సీనియర్ సీటిజన్స్, ప్రతినిధులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల



**జమ్మికుంట, ప్రభాత వార్త:** పూలను, ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని, 9 రోజుల పాటు ఈ గడ్డమీద పుట్టి అమెరికా, లండన్, దుబాయ్ ఎక్కడ ఉన్నా బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న ఆడబిడ్డలు అందరికి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలంగాణ ప్రజలందరికి సద్దుల బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అధర్మం మీద ధర్మం గెలిచిన రోజు దసరాగా చేసుకుంటామని, తెలంగాణ మట్టి బిడ్డలు ప్రపంచంలో ఎక్కడ ఉన్న వారందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.